తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131



గురువారం అక్టోబరు 30 2025 | సంపుటి :03 | సంచిక :118 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


# రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

## రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్దాలు ప్రచారం చేసింది. పేజి 2లో



## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

### తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు

### బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. పేజి 2లో

## ముందస్తు చర్యల వల్లే నష్టాన్ని నివారించగలిగాం: సీఎం చంద్రబాబు



అమరావతి: తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సరకులు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. తుపాను నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు చేశారు.

"సమర్థంగా వ్యవహరించి నష్ట నివారణ చర్యలు చేపట్టాం. సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు అందరం టీమ్‌గా పనిచేశాం. కష్టకాలంలో బాధితుల కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు. మరో రెండు రోజులు ఇలానే పనిచేస్తే.. మరింత ఊరట ఇవ్వగలం. మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలి. ప్రభుత్వం ఏం చేసిందో చెబుతూ సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి. వివిధ విభాగాల్లో నష్టం అంచనా వేసి కేంద్రానికి నివేదిక అందించాలి.

తుపానును నివారించలేం.. ముందు జాగ్రత్తలతో చాలా వరకు నష్టాన్ని నివారించగలిగాం. కలెక్టర్లు, అధికారులు రియల్ టైమ్ సమాచారం తెప్పించుకున్నారు. ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారు.

పేజి 2లో

## కోనసీమ జిల్లాలో 20వేల ఎకరాల్లో వరి పంట నష్టం

### : మంత్రి అచ్చెన్నాయుడు



అమలాపురం: మొంథా తుపాను తీవ్రత ఊహించినంతగా లేకపోయినప్పటికీ విద్యుత్తు సరఫరా, రాకపోకలకు ఇబ్బంది కలిగించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈదురు గాలుల వల్ల కోనసీమ జిల్లావ్యాప్తంగా 300 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వాటి పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై నేలకొరిగిన భారీ వృక్షాలను తొలగించి రాకపోకలు పునరుద్ధరించినట్టు చెప్పారు. పేజి 2లో

## తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు

- సత్వరంగా బురద, చెత్త తొలగింపు పనులు
- విద్యుత్ వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలి
- పాముకాటు మందుతో పాటు ఔషధాలు సిద్ధంగా ఉంచాలి
- కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ లో మంత్రి లోకేశ్ ఆదేశాలు



మొంథా తుఫాను దృష్ట్యా వచ్చే 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్‌ను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలన్నారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే ఔషధాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పేజి 2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ



- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక
- మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి
- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది.


పేజి 2లో

## అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దు: మంత్రి సీతక్క



మిగతాది 2లో

## తెలంగాణలో కుండపోత వర్షాలు.. ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్



మిగతాది 2లో

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి: పవన్ కల్యాణ్



%అమరావతి: మొంథా తుపాను ప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ఏపీ డిప్యూటీ సీం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలని అధికారులను ఆదేశించారు. పేజి 2లో

# సంపాదకీయం

## ప్రజలు వస్తున్నారు జాగ్రత్త

గత బుధవారం తెల్లవారు జామున ఢిల్లీలోని రోహిణీ ప్రాంతంలో ఢిల్లీ పోలీసులు జరిపిన ఒక ఎన్‌కౌంటర్‌లో బిహార్‌కు చెందిన నలుగురు కరడుగట్టిన క్రిమినల్స్ మరణించారని వార్తలు వచ్చాయి. సిగ్మా ముఠా పేరిట అనేక హత్యలు, దోపిడీకి పాల్పడిన ఈ నలుగురు బిహార్ ఎన్నికలకు ముందు బీభత్సం సృష్టించనున్నారన్న సమాచారం రావడంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమై ఈ ఎన్‌కౌంటర్‌ను నిర్వహించారు. ఈ నేరగాళ్లు ఎవరి తరఫున హింసాకాండకు పాల్పడాలని అనుకున్నారు.. ఎవరి సుపారీ తీసుకున్నారు అన్న వివరాలు మాత్రం లభ్యం లేదు. అయితే బిహార్‌లో నవంబర్ మొదటి వారంలో జరిగే ఎన్నికల్లో జరగబోయే హింసాకాండ గురించి ఆందోళనలు మాత్రం కొనసాగుతున్నాయి. నేపాల్‌లో సంభవించిన పరిణామాలు భారత్%–%నేపాల్ సరిహద్దు సమీప ఏడు బిహారీ జిల్లాల్లోని 21 సీట్లపై ప్రభావం చూపవచ్చని భావిస్తున్నారు. కేవలం రెండు దశల్లో జరగాల్సిన ఎన్నికలకుగాను ఇప్పటికే సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, ఐటీబీపీ తదితర బలగాలకు చెందిన లక్ష మందిని బిహార్‌లో మోహరించారు. దేశంలో ఇంకెక్కడైనా ఎన్నికలు జరగడం ఒక ఎత్తు, బిహార్‌లో ఎన్నికలు జరగడం ఒక ఎత్తు అని అభివర్ణించిన ఎన్నికల కమిషన్ 4.5 లక్షల మంది పోలింగ్ సిబ్బంది, 2.5 లక్షల మంది పోలీసు అధికారులతో పాటు 470 మంది కేంద్ర పరిశీలకులను నియమించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఇతర రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్ అధికారులను నియమించామని వారే తమ కళ్లు చెవులుగా వ్యవహరిస్తారని కమిషన్ ప్రకటించింది. ఈ పరిణామాలను బట్టి చూస్తే కేంద్రంలో అధికారం నెరపుతున్న నరేంద్రమోదీ ప్రభుత్వం బిహార్ ఎన్నికలకు ఎంత ప్రాధాన్యమిస్తున్నదో విశదమవుతోంది.రాష్ట్ర క్రైమ్ రికార్డ్ బ్యూరో ప్రకారమే ప్రతి నెలా సగటున 229 హత్యలు జరిగే బిహార్‌లో 20 సంవత్సరాలుగా నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ఉన్నా పరిస్థితిలో పెద్దగా మార్పు లేదు. హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు జరగని రోజు లేదు. బిహార్‌లో 60 శాతం జనాభా 30 ఏళ్ల వయసులో ఉన్నారని, వారికే ఉద్యోగమూ లేనప్పుడు శాంతిభద్రతల సమస్య రాకుండా ఎలా ఉంటుంది.. అని ఆ రాష్ట్ర అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్ ఒకరు వ్యాఖ్యానించారు. బిహార్‌లో ప్రస్తుత నేర న్యాయ విచారణ వ్యవస్థ నేరాలను అరికట్టగల స్థితిలో లేదని పోలీసు ఉన్నతాధికారులే ఒప్పుకుంటున్నారు. బిహార్‌లో ఉపాధి దొరకని లక్షలాది యువజనులు ఇతర రాష్ట్రాలకు వలసవెళుతున్నారు. ఒక అంచనా ప్రకారం 74.5 లక్షలమంది బిహారీలు తమ రాష్ట్రానికి వెలుపల పనిచేస్తున్నారు.

బిహార్‌లో ఉపాధి కల్పన ఎంత ఘోరంగా ఉన్నదో అంచనా వేసేందుకు ఛట్ పూజకు హాజరయ్యేందుకు ఆ రాష్ట్రానికి లక్షల సంఖ్యలో ప్రజలు తిరిగి వచ్చిన తీరే నిదర్శనం. ప్రతి రాష్ట్రం నుంచీ బిహారీలు తిరిగి వచ్చేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ 12వేల ప్రత్యేక రైళ్ళు నడిపినా ప్రతి రైలూ కిక్కిరిసిపోయింది. నిలబడేందుకు కనీసం చోటు కూడా లేకపోవడంతో అశేష జనం ప్రాణాలకు తెగించి రైళ్లపై కూర్చుని ప్రయాణించారు. 'నేను గత నాలుగు రోజులుగా కేవలం రెండుసార్లే భోజనం చేశాను. సామాను పోతుందన్న భయంతో నిద్ర కూడా పోలేదు. టాయిలెట్‌లో కూడా జనం నిండిపోవడంతో 30 గంటల పాటు మూత్రం చేయలేకపోయాను.. ప్రతి ఏడాదీ ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నాను' అని బిహారీ కార్మికుడు ఒకరు చెప్పారు.

ఇవన్నీ చూస్తుంటే బిహార్ అసలు ఈ దేశంలోనే ఉన్నదా.. అని సందేహం వస్తుంది. 4 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగామని, జపాన్‌ను సైతం అధిగమించామని సంతోషిస్తున్నవారు బిహార్‌లో పరిస్థితి చూస్తే విషాదంలో కూరుకుపోకతప్పదు. దాదాపు 20 సంవత్సరాల క్రితం లాలూప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఆటవిక రాజ్యం ఉన్నదని బీజేపీ తీవ్ర ప్రచారం చేసింది. 2005 సంవత్సరం నుంచీ బిహార్‌లో జనతాదళ్ (యు) అధికారంలో ఉన్నది. అందులో 15 సంవత్సరాలు బీజేపీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నది. ఇంత సుస్థిరత ఉన్న బిహార్ దేశంలో అత్యంత నిరుపేద రాష్ట్రంగా ఎందుకు మిగిలిపోయింది? ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి నివేదిక ప్రకారం సామాజిక అభివృద్ధి, ప్రజారోగ్య వ్యవస్థ పనితీరు, పాఠశాల విద్యానాణ్యత, సుపరిపాలనా సూచికల్లోను బిహార్ అధమ స్థానంలో ఉన్నది. మూడు సంవత్సరాల క్రితం రైల్వేలో 35వేల ఉద్యోగాల కోసం కోటిమందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగలేదన్న ఆగ్రహంతో విద్యార్థులు బిహార్‌లో అనేక ప్రాంతాల్లో రైళ్లను ఆపి బోగీలకు నిప్పంటించారు. అనేక చోట్ల కాల్పులు జరపాల్సి వచ్చింది. ఎన్నికలకు ముందు ప్రతి పార్టీ పెద్ద ఎత్తున ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇస్తుంది. అయితే ఆ హామీలు రాజకీయ నినాదాలుగా మాత్రమే మిగిలిపోతాయి. బిహార్‌లోనే అత్యధిక శాతం మంది పేదరికం, నిరుద్యోగంలోనూ కునారిల్లుతున్నారని ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడించింది. బిహార్ స్థూల దేశీయోత్పత్తి, తలసరి ఆదాయం దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే తక్కువ. నీతీ ఆయోగ్ నివేదిక ప్రకారమే దేశంలో అత్యంత ఘోరమైన ఆర్థిక పరిస్థితి ఉన్న రాష్ట్రం బిహార్. రెండేళ్ల క్రితం జరిగిన కుల సర్వే ప్రకారమే దాదాపు 94 లక్షలమంది రోజుకు రూ.200 కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. అక్కడ 12వ తరగతి పూర్తి చేసినవారు కేవలం 10 శాతం మంది మాత్రమే!

దారిద్ర్యం, వలసలు, పాలనా వైఫల్యాలు, హింసాకాండ, కులతత్వం, అవినీతి, ప్రజలను ఉచితాలతో మభ్యపెట్టడం, పేలవమైన విద్యావ్యవస్థ చుట్టూ తిరుగుతున్న బిహార్ రాజకీయాలే ఆ రాష్ట్రం ఆర్థికంగా పరివర్తనం చెందకపోవడానికి కారణం. కుల ఆధారిత, ప్రాంతీయ పార్టీలకు బిహార్‌ను వదిలేసి కాంగ్రెస్ చేతులెత్తేస్తే బీజేపీ ఆ రాష్ట్రంలో ఉనికిని నిరూపించుకోవడానికి నానా కష్టాలు పడుతూ సంకీర్ణ ప్రభుత్వాన్ని ప్రోత్సహించక తప్పని పరిస్థితిలో ఉన్నది. ప్రతి బడ్జెట్‌లోనూ, మోదీ ప్రతి పర్యటనలోనూ రూ.లక్షల కోట్లపైగా ప్రాజెక్టులకు సంబంధించి ప్రకటనలే కాని ఆ మొత్తం బిహార్ రూపురేఖల్ని మార్చేందుకు అక్కడి పరిశ్రమలకు ఉపాధి కల్పనకు దోహదం చేసేందుకు ఉపయోగపడిన దాఖలాలు లేవు. కొన్ని దశాబ్దాల రాజకీయ నిర్లక్ష్యానికి ప్రతీకగా నేటి బిహార్ నిలిచిపోయింది.

ఛట్ పూజ అనంతరం మంగళవారం నుంచి ముమ్మరమవుతున్న బిహార్ ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలకు ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకోవడం, ప్రజలకు వాగ్దానాల వర్షం కురిపించడం తప్ప మరో మార్గం లేదు. యథా ప్రకారం ప్రధానమంత్రి బిహార్‌లో సుడిగాలిలా తిరుగుతూ గతంలో ఉన్న జంగిల్‌రాజ్ గురించి విమర్శలు గుప్పిస్తున్నారు. నిజానికి ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన వెంటనే మోదీ తొలుత బిహార్‌కు వెళ్లి అక్కడ పాక్‌కు మరచిపోలేని గుణపాఠం చెబుతామని గర్జించారు. అప్పటి నుంచీ ఇప్పటి వరకు పలుసార్లు బిహార్‌లో పర్యటించిన మోదీ దాదాపు రూ. లక్షా 26వేల కోట్ల మేరకు ప్రాజెక్టులను ప్రారంభించారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే బిహార్ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఎన్డీఏకు సంబంధించి మోదీయే రథసారథి. మోదీకి సంబంధించి బిహార్ ఆయన రాజకీయ అధ్యాయంలో ఒక కీలకమైన ఘట్టం. ఇప్పటికే ఆయన పార్టీలోనూ, ప్రజలకూ ఎన్నో ప్రశ్నలకు జవాబులు చెప్పాల్సిన పరిస్థితుల్లో ఉన్నారు. అసలు గత పది సంవత్సరాల్లో బిహార్‌లో బీజేపీ చొచ్చుకుపోయేలా ఆయన ఎందుకు చేయలేకపోయారో, కుల సమీకరణాలను బీజేపీ ఎందుకు అధిగమించలేకపోయిందో అన్నది ఒక ప్రశ్న. బిహార్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించలేకపోతే, ఇతర శక్తులు బలం పుంజుకుంటాయి. బీజేపీ విజయం సాధిస్తే మోదీ తదుపరి రాజకీయ విజృంభణలకు అడ్డుకట్టవేసే వారుండరు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తో సహా అనేక రాష్ట్రాలు ఆయన తదుపరి ఎత్తుగడలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండవల్సి వస్తుంది.మహాఘట్ బంధన్ తీరేవేరు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 1 వరకు బిహార్‌లో 1300 కి.మీ ఉధృతంగా పర్యటించిన కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆ తర్వాత దాదాపు రెండు నెలల వరకు అక్కడ కనపడకుండా పోయారు. టిక్కెట్ల పంపిణీ విషయంలో తీవ్ర గందరగోళం జరుగుతున్నా, ఆయన పట్టించుకోలేదు. పొత్తు దాదాపు కూలిపోతుందన్న పరిస్థితుల్లో రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్ రంగప్రవేశం చేయాల్సి వచ్చింది. ఓటర్ అధికార్ యాత్ర జరిపిన తర్వాత ఆ ప్రభావాన్ని కొనసాగించేందుకు రాహుల్ బిహార్‌లోనే ఉండి పార్టీని క్రింది స్థాయి నుంచి సంఘటితంగా నిర్మించేందుకు ఎందుకు ప్రయత్నించలేదు? ఒక్కొక్క సీటూ ముఖ్యమైన పరిస్థితుల్లో 9 సీట్లలో స్నేహపూర్వక పోటీ చేస్తామనడంలో అర్థం ఉన్నదా? అసలు రాజకీయాల్లో స్నేహపూర్వక పోటీ అనేది ఉంటుందా? బిహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేసే 61 సీట్లలో సగమైన గెలుచుకోకపోతే రాహుల్‌గాంధీని బిహార్ ప్రజలు తిరస్కరించారని, ఓట్ చోరీ విషయమై మోదీపై ఆయన చేసే ఆరోపణలు గాలికి కొట్టుకుపోయాయని భావించవలిసి ఉంటుంది. ఆయన ప్రయోగిస్తానన్న హైడ్రోజన్ బాంబు ఏమైంది? అత్యంత వెనుకబడిన బిహార్‌లో రాజకీయాలు కులం చుట్టే తిరుగుతాయని వేరే చెప్పనక్కర్లేదు. కులాల లెక్కలు, మనుగడ కోసం వేసే ఎత్తుగడలు, మత విద్వేషాలు, తాయిలాల సమీకరణాలను అధిగమించి పార్టీలు వ్యవహరించినప్పుడే బిహార్‌కు ఉజ్వల భవిష్యత్ ఉంటుంది. లేకపోతే బిహార్ కవి దినకర్ ఒకప్పుడు ఎలుగెత్తిన 'సింహాసన్ ఖాళీకరో.. ప్రజలు వస్తున్నారు' అన్న నినాదం ఆ సేతుహిమాచలం మారుమ్రోగే పరిస్థితి ఏర్పడుతుంది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ

మొదటి పేజీ తరువాయి

అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్లు కానుంది.

## తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు

మొదటి పేజీ తరువాయి

పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరకులను పంపిణీ చేయాలని తెలిపారు.

వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలని నిర్దేశిరచారు. మొంథా తుఫాను ప్రభావంతో జరిగిన ప్రాణనష్టం, దెబ్బతిన్న నిర్మాణాలను అధికారులు నివేదించాలని సూచించారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలని మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశర చేశారు.

## ముందస్తు చర్యల వల్లే నష్టాన్ని నివారించగలిగాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

చెట్లు కూలినా, విద్యుత్ తీగలు తెగిపడినా యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మున్సిపాలిటీల్లో డ్రెయిన్ల శుభ్రం వల్ల ముంపుబారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 10 వేల మందిని అందుబాటులో ఉంచాం. ఇవాళ మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడుతుంది. తుపాను కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై ప్రజలకు భరోసా పెరిగింది." అని చంద్రబాబు తెలిపారు.

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి: పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయిని.. ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

## సికింద్రాబాద్- విజయవాడ రైల్వేమార్గం.. విద్యుత్ ట్రాక్షన్ పనులకు ఆమోదం




అమరావతి: ఏపీ, తెలంగాణ రాజధానుల మధ్య మరిన్ని రైళ్లను వేగంగా నడిపేందుకు రైల్వేశాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సికింద్రాబాద్- విజయవాడ మార్గంలోని గుంటూరు- పగిడిపల్లి, మోటమర్రి- విష్ణుపురం సెక్షన్ల మధ్య విద్యుత్ ట్రాక్షన్ వ్యవస్థ సంబంధిత పనులకు ఆమోదముద్ర వేసింది. దాదాపు రూ.188.31 కోట్ల వ్యయంతో మూడేళ్లలో పనులు పూర్తి చేయనున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. పనులు పూర్తయితే సికింద్రాబాద్- విజయవాడ మార్గంలో మరిన్ని రైళ్లు అధిక వేగంతో, ఎక్కువ సామర్థ్యంతో నడిపేందుకు ఆవకాశం ఉంటుంది. ప్యాసింజర్, సరకు రవాణా రైళ్లను మరింత సమర్థంగా, సజావుగా నడిపేందుకు వీలు ఉంటుందని రైల్వేవర్గాలు తెలిపాయి.

## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్–21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ÷ఫైటర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

మొదటి పేజీ తరువాయి

నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

## కోనసీమ జిల్లాలో 20వేల ఎకరాల్లో వరి పంట నష్టం

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీ బస్సుల రాకపోకలు యథావిధిగా సాగించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు నిర్వహించి 10,150 మందికి ఆశ్రయం కల్పించినట్లు చెప్పారు. వీరిలో కుటుంబానికి రూ.3 వేల చొప్పున, ఒంటరి సభ్యులకు రూ.1000 చొప్పున పరిహారం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదు రోజులుగా సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు, చేనేత కార్మికులకు కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు చెప్పారు. సమావేశంలో మొంథా తుపాను సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి.విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎంపీ జి.హరీష్ మాధుర్, ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, నిమ్మకాయల చినరాజప్ప, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు, డీఆర్‌వో కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దు: మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో కుండపోత వర్షాలు.. ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్

మొదటి పేజీ తరువాయి

మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు



కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది.

ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు బారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది.

**ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్**

హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి.

ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు

ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో ఇవాళ సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు.

# సహకార సంఘాల సెక్రటరీలు, రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

**సంగారెడ్డి జిల్లాఅక్టోబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి**

ఆయిల్ పామ్ సాగు ఒక కల్పవృక్షం లాంటిదని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. ఐదేళ్ల శ్రద్ధగా ఆయిల్ ఫామ్ మొక్కలను పెంచితే జీవితాంతం రైతులకు నిరంతర ఆదాయం వచ్చే పంట ఆయిల్ ఫామ్ పంట అని అన్నారు.బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియం లో గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ లు సంయుక్తంగా జిల్లాలోని సహకార సంఘాల సీఈవోలు, రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .నూనె గింజల పంటల సాగులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాయ ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలను



అందిస్తున్నాయి అన్నారు.ఒకసారి ఆయిల్ ఫామ్ పంట దిగుబడి రావడం ప్రారంభమైతే 25%-%30 సంవత్సరాలపాటు వరుసగా ఆదాయం వస్తుంది అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు వల్ల రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ ఫాం సాగును చేపట్టవచ్చు అన్నారు. జిల్లాలో ఈ ఏడాది 3750 ఎకరాలు ప్రభుత్వం టార్గెట్ గా నిర్ణయించగా ఇప్పటికి వరకు 1400 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో వరి పంట




కోతలుప్రారంభమయ్యాయని జిల్లాలోని అత్యధిక సంఖ్యలో రైతులు సహకార సంఘాల సిబ్బందితో అభి నవభావ సంబంధాన్ని ఏర్పరచుకున్నారని ఎరువులు విత్తనాల కొనుగోలు నుండి పంట పండిన పంటలు అమ్ముకునే వరకు ప్రతి విషయంలో ప్రతిరోజు రైతులు సహకార సంఘానికి వస్తుంటారని అలాంటి రైతులకు సహకార సంఘాల సీఈవోలు ఆయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి అత్యధిక విస్తీర్ణంలో తమ పరిధిలో రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సందర్భంగా కలెక్టర్ సహకార సంఘాల సీఈఓ లకు సూచించారు. జిల్లాలోని రైతులు ఉన్నత లాభాలు ఇచ్చే నాణ్యమైన పంటలను సాగు చేసేలా సహకార సంఘాల సీఈవోలు ఉద్యానవన శాఖ వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.ఇతర నూనె గింజల పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్ 4-5 రెట్లు ఎక్కువ నూనె గింజలను ఉత్పత్తి చేస్తుంది అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు వల్ల మార్కెట్ భయం లేదు అని కంపెనీలే తోట వద్దకు వచ్చి ఆయిల్ ఫామ్ గెలలు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.తక్కువ నీటితో డ్రిప్ పద్ధతిలో ఆయిల్ ఫామ్ సాగు వల్ల సాగు నీటిని ఆదా చేయవచ్చు అన్నారు.ఆయిల్ ఫామ్ సాగు వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు దీర్ఘకాలంలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది అన్నారు.ఆయిల్ ఫామ్ సాగు మెట్టు భూముల్లో కూడా అనుకూలం అని జిల్లాలో మంజీరా పరివాహక ప్రాంతాల్లో ఆయిల్ పామ్ విస్తరణకు మంచి అవకాశాలున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో మూడు సంవత్సరాల వరకు చెట్ల మధ్యలో అంతర పంటలు సాగు చేసుకోవచ్చని, వ్యవసాయ అధికారులు తెలిపారు నాలుగో సంవత్సరం నుండి అంతర పంటగా కోకో ను సాగు చేసి రైతులు ఆర్థికంగా ప్రయోజనం పొందవచ్చు అన్నారు. ప్రభుత్వం ద్వారా నాణ్యమైన మొక్కలను సబ్సిడీతో రైతులకు అందిస్తామని అధికారులు తెలిపారు.గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఫలాల సేకరణ నుండి చెల్లింపుల దాకా రైతులకు పూర్తి భరోసా ఇస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ అధికారి సిహెచ్ పండరి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ , డిసిఓ కిరణ్ కుమార్, ఉద్యానవన అధికారులు, గోద్రెజ్ ఆగ్రోవెట్ జనరల్ మేనేజర్ స్వీటీ వేగుంట, PACS చైర్మన్లు, అధ్యక్షులు,సహకార సంఘాలసెక్రటరీలు, ,కార్యదర్శులు,రైతులు ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో భారీ అగ్నిప్రమాదం..

**- బట్టల షాపులో చెలరేగిన మంటలు**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ :**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్ వద్ద బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కపిల డ్రస్సెస్ షోరూమ్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో క్షణాల్లోనే పక్కనున్న షాపులకు కూడా మంటలు వ్యాపించాయి. ఈ మంటల్లో బట్టల దుకాణంతో పాటు వినాయక ఎంటర్ప్రైజెస్, ఫొటోగ్రఫి షాపు, కెనాన్ ఫొటోగ్రఫి దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. ఈ ప్రమాదం కారణంగా కపిల దుకాణం యాజమాన్యానికి భారీగా ఆస్తి నష్టం సంభవించింది.

## తెలంగాణలో మరో మూడు రోజులు - అతి భారీ వర్షాలు

**- ప్రజలందరూ తస్మాత్ జాగ్రత్త.!**
**- కాంగ్రెస్ నేత శివ**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కురుస్తున్న వర్షాలకి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ చౌదరి పేర్కొన్నారు ప్రధానంగా విద్యుత్ స్తంభాలను, కరెంటు తీగలను, ట్రాన్స్ ఫార్మర్లను తాకవద్దు. ఎట్టి పరిస్థితుల్లో తాగవద్దని చేతులు పెట్టవద్దని సూచించారు విద్యుత్తు షాక్ గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు అదేవిధంగా రోడ్లపై వేలాడుతున్న తీగలను పట్టుకోవాలని సూచించారు ప్రధానంగా రోడ్లపై వెళ్లేటప్పుడు మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలను గమనించి వెళ్లాలని అభిప్రాయపడ్డారు
ఉద్ధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్లవద్దన్నారు.
కూలిపోయే స్థితిలో ఉన్న పాత గోడలు, ఇండ్లలో ఉండవద్దన్నారు.
వర్షం పడేటప్పుడు చెట్ల కింద నిలబడడం, కూర్చోవడం చేయవద్దని వెల్లడిం

## తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ,మంత్రివర్యులు, దామోదర్ రాజనర్సింహ మునిపల్లి మండలం పర్యటన

**మునిపల్లి అక్టోబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి**

31-10-2025 శుక్రవారం రోజున C.C.I పత్తి కొనుగోలు కేంద్రాన్ని (మంగళ్ మూర్తి కాటన్ మిల్).ను మేళాసంగం నందుఏమునిపల్లిమండలంలో ప్రారంభిస్తారు.కావున ఇ కార్యక్రమంలో,రైతు సోదరులు మండలాల,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సీనియర్ పార్టీ నాయకులు,మాజీ ఎంపీటీసీ & సర్పంచ్ లు మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు, NSUI నాయకులు,సోషల్ మీడియా నాయకులు,ఇ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యగలరు అని విజ్ఞప్తి మంతూర్ సుధాకర్ రెడ్డి ఏఎంసి -చైర్మెన్ రాయికోడ్

## మహమ్మద్ అజారుద్దీన్ కు మంత్రి పదవి...!?



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

తెలంగాణ కేబినెట్లోకి మాజీ భారత క్రికెటర్, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్ రానున్నారు. ఎల్లుండి ఆయన మంత్రి పదవికి ప్రమాణస్వీకారం చేయనున్నారు.ఇటీవల గవర్నర్ కోటా ద్వారా ఎమ్మెల్సీగా అజారుద్దీన్ పేరును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదనకు ఆమోదం లభించడంతో మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అజారుద్దీన్, తనకు ఇచ్చిన అవకాశంపై కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తానని, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అజారుద్దీన్ మంత్రి పదవిలోకి రావడం ద్వారా ఓల్డ్ సిటీలో కాంగ్రెస్ స్థాయిలో కొత్త ఉత్సాహం నెలకొనే అవకాశముంది. ఓల్డ్ సిటీ ముస్లిం ఓటర్లను ఆకర్షించేందుకు, మైనార్టీ వర్గాల మద్దతును బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం కీలకంగా మారనుంది. ప్రముఖ క్రికెటర్గా భారత జట్టుకు కెప్టెన్గా వ్యవహరించిన అజారుద్దీన్ 2019లో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు రాష్ట్ర కేబినెట్లో కీలక బాధ్యతలు స్వీకరించనున్నారు.

## కరూర్ బాధితుల మనసు గెలిచిన విజయ్ !



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి చెన్నై**

కరూర్ తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 41 మంది కుటుంబాలను విజయ్ .. చెన్నైకు పిలిపించుకుని ఓదార్చారు. ఓ రిసార్టులో ప్రతి కుటుంబం వద్దకు వ్యక్తిగతంగా వెళ్లి మాట్లాడారు. ఓదార్చారు. వారి కష్టాలను విన్నారు. వారి సమస్యలను రాతపూర్వకంగా తీసుకుని తాను ఏ విధంగా మీ కుటుంబానికి అండగా ఉండగలను అని అడిగారు. వారు చెప్పిన సమస్యలన్నింటినీ నోట్ చేసుకున్నారు. ఇల్లు, చదువులు, అనారోగ్యం ఇలాంటి ఏ విషయమైనా ఇక తనదే బాధ్యత అని హామీ ఇచ్చారు

### బాధిత కుటుంబాల వద్ద కన్నీరు పెట్టుకున్న విజయ్

తమతో మాట్లాడుతున్నప్పుడు విజయ్ కన్నీరు పెట్టుకున్నారని బాధిత కుటుంబాలు తర్వాత మీడియాకు చెప్పాయి. ఘటన జరిగిన నెల రోజుల తర్వాత ఆయన బాధితుల్ని కలవగలిగారు. తొక్కిసలాట జరిగినప్పుడు పారిపోయారని ప్రచారం జరగడంతో విజయ్ ఇబ్బంది పడ్డారు. తర్వాత బాధితుల్ని పరామర్శించలేకపోయారు. కరూర్ కు మళ్లీ వెళ్తే ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయోనని ఆయన వెనుకడుగు వేశారు. అలాగని బాధితుల్ని పరామర్శించకపోతే.. ఆ మచ్చ అలాగే ఉండిపోతుంది. మళ్లీ ప్రజల్లోకి వెళ్లే ముందు ఆ బాధిత కుటుంబాలను పరామర్శించాల్సిన అవసరం ఏర్పడింది. దీంతో చెన్నైకు పిలిపించుకుని.. విజయ్ తన పని పూర్తి చేశారు. బాధిత కుటుంబాల అభిమానాన్ని పొందారు.

### మారిన వ్యూహంతో ప్రచారం ప్రారంభం

కరూర్ ఘటన కారణంగా విజయ్ ప్రచార ప్రణాళికలన్నీ ఆగిపోయాయి. ప్రభుత్వ వైఫల్యాలపైనా ప్రశ్నించడం మానేశారు. కార్యకలాపాల నిలిపివేత పార్టీలోపల కమ్యూనికేషన్ గ్యాప్‌ను సృష్టించింది. విజయ్ గతంలో "వర్చువల్ వారియర్స్" అని పిలిచిన సోషల్ మీడియా మద్దతుదారులు పార్టీ పనితీరు, రెండో స్థాయి నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తిరుచి, పెరంబలూరు, నాగపట్టణం, తిరువారూరు జిల్లాల్లో పర్యటించారు. రోడ్ షోలు నిర్వహించారు. కరూరు ఘటన తర్వాత భద్రతా ఆందోళనలు ముందుకు వచ్చాయి. దీంతో పార్టీ క్యాంపెయిన్ వ్యూహాన్ని సమీక్షించి, ప్రత్యామ్నాయ ఔట్‌రీచ్ ఫార్మాట్‌లను పరిగణనలోకి తీసుకోనుంది.

భద్రతా ఆందోళనల నేపథ్యంలో, భారీ ర్యాలీలకు బదులుగా డిజిటల్, చిన్న స్థాయి సమావేశాలు లేదా ప్రత్యామ్నాయ ప్రచార పద్ధతులను టీవీకే పరిగణనలోకి తీసుకోవచ్చని తెలుస్తోంది.

### సీబీఐ కేసులోనూ టీవీకే నేతలే నిందితులు

మరో వైపు తొక్కిసలాట ఘటనలో సీబీఐ విచారణ ప్రారంభించింది. ప్రాథమికంగా కేసు నమోదుద చేసింది. ఇందులోనూ టీవీకే నాయకులే నిందితులుగా ఉన్నారు. వారే నిందితులు అన్న కోణంలో విచారణ జరగనుంది. సీబీఐ విచారణలో ఏం తేలినా విజయ్ వ్యతిరేకించలేరు. ఎందుకంటే ఆయనే కావాలని సీబీఐ విచారణ తెచ్చుకున్నారు.

## విరాహత్ అలీపై దుష్ప్రచారం మానుకోవాలిసంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షుడు బండారు యాదగిరి

**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి**



హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) బలపరిచిన విజయ్ కుమార్ రెడ్డి ఫ్రెండ్స్ ప్యానెల్ ఘన విజయం సాధించడంతో కొంతమంది వ్యక్తులు పనిగట్టుకుని రాష్ట్ర సంఘం అధ్యక్షుడు విరాహత్ అలీపై దుష్ప్రచారం చేస్తున్నారని సంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ ఆరోపించారు. ఫ్రెండ్స్ ప్యానల్ కు తమ సంఘం పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించిందని, అంతేకాకుండా ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ మద్దతును కూడగట్టుకోవడం ద్వారా ఏకపక్ష విజయాన్ని సొంతం చేసుకున్నదని తెలిపారు. అయితే ఈ విజయం సందర్భంగా కొందరి కుట్రలను ఉద్దేశించి మాత్రమే విరాహత్ అలీ వ్యాఖ్యానించారని బండారు యాదగిరి పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల సమయంలో అనేకమంది అనేక విధాలుగా కుట్రలు చేసిన సంగతి అందరికీ తెలుసునని అన్నారు. అయినప్పటికీ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) బలపరిచిన ప్యానెల్ ను ఏకపక్షంగా జర్నలిస్టులు గెలిపించారని తెలిపారు. ఈ గెలుపును జీర్ణించుకోలేకపోవడం వల్లనే కొందరు వ్యక్తులు అనవసరంగా విమర్శలు చేస్తున్నారని, పెడార్థాలు తీస్తున్నారని ఆరోపించారు.జర్నలిస్టుల ఐక్యతను దెబ్బతీస్తున్నారని యాదగిరి పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పక్షాన విరాహత్ అలీ ప్రతిక్షణం పోరాడుతున్నారని తెలిపారు. ఏనాడు కూడా ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ మడమ తిప్పకుండా హక్కులను సాధించారని వివరించారు. గ్రామీణ జర్నలిస్టులతో పాటు పట్టణ ప్రాంత జర్నలిస్టుల సంక్షేమానికి అంది వచ్చిన అన్ని మార్గాల ద్వారా సాధించారని చెప్పారు. సాధారణ జర్నలిస్టుగా వచ్చి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎదిగారంటేనే ఎంత నిబద్ధత ఉన్నదో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు.జర్నలిస్టుల హక్కుల సాధనలో రాజీ లేకుండా పోరాడుతున్నందు వల్లనే.. జర్నలిస్టులు అందరి మద్దతును ఆయన పొందగలుగుతున్నారని వివరించారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఓటమిని హుందాగా స్వీకరించకుండా కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఇలాంటి ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదని తెలిపారు.జర్నలిస్టులు సహించబోరని ఆయన అన్నారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో టీయూడబ్ల్యూజే విజయ్ కుమార్ రెడ్డి విజయాన్ని క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కులను సాధించేందుకు నిరంతరం పాటుపడుతున్న విరాహత్ అలీని క్షమాపణ కోరడం సరికాదని యాదగిరి అన్నారు.



## ప్రోటోకాల్ పక్కనపెట్టిన సీఎం చంద్రబాబు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి విజయవాడ**

ఆంధ్రప్రదేశ్: సీఎం చంద్రబాబు మరోసారి పెద్ద మనసు చాటుకున్నారు. కోనసీమ జిల్లా అల్లవరం మండలంలో పర్యటిస్తున్న ఆయన.. ప్రోటోకాలు పక్కనబెట్టి కాన్వాయ్ వెహికల్ వదిలి.. ఇన్నోవా కారులో పునరావాస శిబిరానికి వెళ్లారు. అక్కడ బాధితులందరినీ పలకరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.

## కరూర్ కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్ - విజయ్ పేరు మిస్సింగ్ !

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి చెన్నై**



కరూర్ తొక్కిసలాట ఘటనలో సీబీఐ విచారణ ప్రారంభించింది. ప్రాథమికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసింది అయితే ఇందులో విజయ్ పేరు లేకపోవడంతో తమిళనాడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. నిజానికి తమిళనాడు పోలీసులు నమోదు చేసిన కేసులోనూ విజయ్ పేరు లేదు.కానీ అసెంబ్లీలో సీఎం స్టాలిన్ తొక్కిసలాట ఘటనకు విజయే కారణం అని చెప్పారు. ఆలస్యంగా రావడం.. భారీ జన సమీకరణ చేయడం కారణమన్నారు.ఈ క్రమంలో తనను నిందితుడిగా మార్చే కుట్ర ఉందని అనుమానించిన విజయ్ సుప్రీంకోర్టు వరకూ వెళ్లి ..సీబీఐ విచారణకు ఆదేశాలు తెచ్చుకున్నారు. ఇప్పుడు సీబీఐ.. విజయ్ పేరు లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో ఆయన బీజేపీ రక్షణలోకి వెళ్లిపోయారని ఇతర పార్టీల నేతలు ఆరోపించడం ప్రారంభించారు. సినీ పరిశ్రమ నుంచే వెళ్లి పార్టీ పెట్టుకున్న దర్శకుడు సీమాన్ విజయకు వ్యతిరేకంగా భారీ ప్రకటనలు చేస్తున్నారు
తమిళగ వెట్రి కజగం అధ్యక్షుడు విజయ్ నేతృత్వంలో సెప్టెంబర్ 27న జరిగిన ర్యాలీలో 41 మంది మరణాలకు విజయ్ బాధ్యుడని, అయినా FIR లో అతని పేరు లేకపోవడం విచారకరమని ప్రకటించారు. అందరికీ 20 లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇచ్చి భవిష్యత్ లో అండగా ఉంటామని చెప్పడం వారిని మాట్లాడకుండాచేయడానికేనని ఆయన ఆరోపించారు. విజయ్ BJP తో దగ్గరి సంబంధాలు పెట్టుకున్నారని.. CBI దర్యాప్తు విజయను కాపాడటానికేనని అంటున్నారు.సీబీఐ సరిగ్గా దర్యాప్తు చేయకపోతే.. టీవీకే నేతలను బయటపడేలా చేస్తే.. ఇదే నిజమని ప్రజలు అనుకుంటారు. అది విజయకు రాజకీయంగా నష్టం చేస్తుంది.

# కార్పొరేట్ రంగంలో నిశ్శబ్ద విపత్తు...

- విరామం లేని పని గంటలు
- ఒత్తిడి, అలసటతో ఉద్యోగులు సతమతం
- మద్యం , మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్న వైనం



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
భారత దేశవ్యాప్తంగా కార్పొరేట్ రంగం ఇప్పుడు ఓ నిశ్శబ్ద విపత్తును ఎదుర్కొంటోంది. విపరీతమైన ఒత్తిడి, ఎంత చేసినా తరగని పని కారణంగా ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా అలసటకు గురవుతున్నారు. ఇదో వృత్తిపరమైన సింద్రోమ్ అని సాక్షాత్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థే చెబుతోంది. ఉద్యోగులకు విధి నిర్వహణ వ్యసనంగా మారిపోతోంది. వారు అందులోనే కూరుకుపోయి బయటికి రాలేకపోతున్నారు. పని ప్రదేశంలో తక్షణమే వ్యవస్థాగతమైన సంస్కరణలు చేపట్టని పక్షంలో పరిస్థితి దారుణంగా తయారవుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరించారు.

### రెడ్ జోన్‌లో ఉద్యోగులు

ఆవిష్కరణలకు, ఆర్థిక వృద్ధికి ఎంతగానో దోహదపడుతు న్న మన కార్పొరేట్ రంగంలో ఇప్పుడు అలసట, ఆందోళన, ఉత్ప్రేరకాలపై మౌనంగా ఆధారపడడం కన్పిస్తున్నా యి. కార్పొరేట్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల పరిస్థితి ఆందోళనకర స్థాయిలో ఉన్నదని నిపుణులు చెబుతున్నారు. ఉద్యోగుల మానసిక ఆరోగ్యం దెబ్బతింటోందని, వారు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని ముంబయిలోని సమర్పణ్ మెంటల్ హెల్త్ సంస్థకు చెందిన కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ భక్తి జోషి ఆందోళన వ్యక్తం చేశారు. విరామం లేకుండా పని చేయడం, వృత్తిపరమైన పోటీ కారణంగా ఉద్యోగులు 'రెడ్ జోన్'లోకి వెళ్లిపోతున్నారని ఆమె తెలిపారు.

### మాదక ద్రవ్యాలకు బానిసలై



మన దేశంలో పనిచేసే వయసున్న వారిలో సుమారు 60 శాతం మంది దీర్ఘకాలిక అలసట, అధిక పనిగంటలు, ఉద్యోగ అభద్రత వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. విరామం అనేదే లేకుండా నిరంతరం పనిచేస్తుంటే తమలో వృత్తిపరమైన నైపుణ్యం తగ్గుతోందేమోనన్న అభిప్రాయం కూడా వారిలో కలుగుతోంది. ఐటీ, ఫైనాన్స్, కన్సల్టింగ్, మార్కెటింగ్ వంటి రంగాలలో ఉన్న వారు రోజుకు 14 గంటల వరకూ పని చేస్తుంటారు. ఆ ఒత్తిడిని తట్టుకోవడానికి వారు ఆల్కహాల్, నికోటిస్, నిద్ర మాత్రలకు అలవాటు పడుతున్నారు.
ఎగ్జిక్యూటివ్‌లు గతంలో అప్పుడప్పుడూ మాదక ద్రవ్యాలు తీసుకునే వారు. కానీ ఇప్పుడది సర్వసాధారణమై పోయింది. ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి నుంచి దూరం కావడానికి మద్యం, సిగరెట్లు, ఉత్ప్రేరకాలు.. చివరికి ఓవర్-ది-కౌంటర్ మందులు కూడా తీసుకుంటున్నారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ 2019లో ఇచ్చిన ఓ నివేదిక ప్రకారం దేశంలోని పురుషుల్లో మద్యపానం 27.3 శాతం ఉండగా మహిళల్లో 1.6 శాతంగా ఉంది. అయితే ఇది పెరుగుతోంది. ముఖ్యంగా పట్టణాల్లో పని చేస్తున్న వృత్తి నిపుణుల్లో మరింత ఎక్కువవుతోంది.

### భావోద్వేగ ఒత్తిడి

కార్పొరేట్ రంగంలో సమావేశాలు జరిగేటప్పుడు మద్యం సేవించడం షరా మామూలుగా మారింది. ఉద్యోగులు, అధికారుల మధ్య జరిగే చర్చల సందర్భంగా భావోద్వేగాలకు సంబంధించిన వ్యక్తిగత అంశాల ప్రస్తావనే ఉండదు. ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్ నివేదిక ప్రకారం దేశంలోని పెద్దల్లో సుమారు 10.6 శాతం మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. వీరిలో 70 నుంచి 92 శాతం మందికి తగిన చికిత్స అందడం లేదు. కోవిడ్-19 తర్వాత నిశ్శబ్ద సంక్షోభం మరింత తీవ్రమైంది. ఇంటి నుంచే పని చేసే అవకాశం దక్కిన ఉద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైంది. కార్యాలయ, వ్యక్తిగత స్పేస్ మధ్య సరిహద్దులు చెరిగిపోయాయి. ఫలితంగా పనిగంటలు బాగా పెరిగాయి. దానితో పాటే భావోద్వేగ ఒత్తిడి కూడా పెరిగింది. మహిళా ఉద్యోగుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది.

# రష్యా చమురుకు భారత్ దూరం...! ?

- ట్రంప్ మాట నిజమవుతోందా?
-రష్యా చమురు కంపెనీలపై అమెరికా, యూరప్ ఆంక్షల ప్రభావం
-రష్యా నుంచి చమురు దిగుమతులకు దూరమవుతున్న భారత కంపెనీలు
-కొత్త ఆర్డర్లు నిలిపివేసిన రిలయన్స్, ఐఓసీ వంటి సంస్థలు
-భారీగా పెరుగుతున్న అమెరికా నుంచి ముడి చమురు దిగుమతులు
-గతేడాది 3 లక్షల బ్యారెల్లుగా ఉన్న దిగుమతి.. నేడు 5.4 లక్షల బ్యారెల్లకు చేరిక
-ట్రంప్ ప్రకటనకు అనుగుణంగానే తాజా పరిణామాలు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు, ఆంక్షల నేపథ్యంలో రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను భారత్ తగ్గించుకుంటున్నట్టు స్పష్టమవుతోంది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేస్తామని ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ఇటీవల ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు అనుగుణంగానే తాజా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. దీనికి తోడు రష్యాకు చెందిన ప్రధాన చమురు సంస్థలపై అమెరికా, యూరోపియన్ యూనియన్ ఆంక్షలు విధించడంతో భారత రిఫైనరీలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాయి.
ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) ఇప్పటికే బహిరంగ మార్కెట్ నుంచి కొనుగోలుకు టెండర్ జారీ చేయగా, గత మూడేళ్లుగా రష్యా నుంచి భారీగా చమురు కొంటున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా స్పాట్ మార్కెట్‌పై దృష్టి సారించింది. రష్యా సరఫరాదారులు, భారత ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చేవరకు కొత్తగా ఆర్డర్లు ఇచ్చేందుకు కంపెనీలు వెనుకాడుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో రష్యాకు చెందిన ల్యూకోయిల్ సంస్థ 11 దేశాల్లోని తమ ఆస్తులను విక్రయిస్తున్నట్టు ప్రకటించింది.
అమెరికా, యూరోపియన్ యూనియన్ ఆంక్షలు ప్రధానంగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలైన రాస్‌నెఫ్ట్, ల్యూకోయిల్‌పైనే కేంద్రీకృతమయ్యాయి. భారత్ దిగుమతి చేసుకునే రష్యా చమురులో దాదాపు 70 శాతం ఈ రెండు కంపెనీల నుంచే వస్తుండటంతో ప్రభావం ఎక్కువగా ఉంది. అయితే, ఆంక్షల పరిధిలోకి రాని ఇతర రష్యా కంపెనీల నుంచి కొనుగోలు చేసే అవకాశాలను భారత రిఫైనరీలు పరిశీలిస్తున్నాయి. కానీ, అలా కొంటే నేరుగా లభించే రాయితీ దక్కకపోవచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.
ఒకవైపు రష్యా నుంచి దిగుమతులు తగ్గుముఖం పడుతుండగా, మరోవైపు అమెరికా నుంచి భారత్‌కు చమురు సరఫరా గణనీయంగా పెరిగింది. చమురు సరఫరా గణాంకాల సంస్థ కెప్లర్ డేటా ప్రకారం, ఈ ఏడాది అక్టోబర్ 27 నాటికి అమెరికా నుంచి భారత్‌కు సగటున రోజుకు 5.4 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి అయింది. గత ఏడాది ఈ సంఖ్య కేవలం 3 లక్షల బ్యారెళ్లు మాత్రమే కావడం గమనార్హం. ఇది అమెరికా ఒత్తిడి, మారిన అంతర్జాతీయ సమీకరణాలకు అద్దం పడుతోంది.

# టిజిఐఐసి,నిమ్జ్ భూసేకరణ, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్ పి. ప్రావీణ్య.

- జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక పారిశ్రామిక ప్రాజెక్టులకు అనుగుణంగా భూసేకరణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.



**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి**
కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంగారెడ్డి, జహీరాబాద్ డివిజన్లలో పురోగమిస్తున్న టీజీఐఐసి, జాతీయ రహదారి%-%65 విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ, నిమ్జ్ కు సంబంధించిన భూమిని ప్రత్యేక ప్రయోజన సంస్థ (SPV-Special purpose vehicle)కు అందించే అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.... నిమ్జ్ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులకు అందించే పరిహారంజాప్యం లేకుండా అందించాలని సూచించారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పరిధిలో భూములు ఇచ్చిన రైతులకు మంజూరైన నగదు వెంటనే చెల్లించాలి. నగదు విడుదలలో జాప్యంజరుగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి.
ప్రభుత్వ పథకాల కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వడానికి నిధుల కొరత ఏదీ లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిమ్జ్ సంబంధించిన భూసేకరణ అనంతరం సొంత హక్కులు, బాధ్యతలు అధికారికంగా సంస్థకు బదిలీ అయ్యే ప్రక్రియ పూర్తి (ప్రభుత్వం భూమిని ప్రత్యేక ప్రయోజన సంస్థ (SPV-Special purpose vehicle) కు అందించడం ) చేయాలని సూచించారు.
టీజీఐఐసి, నిమ్జ్ ప్రాజెక్టులకు ఇప్పటివరకు భూములు ఇచ్చిన రైతులకు ప్యాకేజీల ప్రకారం పూర్తిస్థాయిలో పరిహారం అందించాలని తెలిపారు .జాతీయ రహదారి 65 విస్తరణలో భాగంగా చేపట్టిన సర్వీస్ రోడ్డు పనులు అడ్డంకులు లేకుండా కొనసాగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, టీజీఐఐసి, నిమ్జ్, ఆర్అండ్‌బి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఆర్థిక ప్రణాళిక శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో నిమ్జ్ ప్రత్యేకాధికారి విశాలాక్షి, సంగారెడ్డి%-%జహీరాబాద్ ఆర్డీవోలు, టీ జీ ఐ ఐ సి, నిమ్జ్, జాతీయ రహదారి అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రిగా అజారుద్దీన్ .. శుక్రవారం ప్రమాణ స్వీకారం



మాజీ క్రికెట్ కెప్టెన్ అజహరుద్దీన్‌కు మంత్రి పదవి వచ్చేస్తోంది. శుక్రవారం ఆయన రాజ్ భవన్ లో ప్రమాణం చేయనున్నారు. కేబినెట్ లో ఇప్పటికీ మూడు ఖాళీలు ఉన్నాయి. వాటిలో ఒక దాన్ని భర్తీ చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన ఆయనకు.. ఉపఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాలేదు. కానీ మంత్రి పదవి మాత్రం వెదుక్కుంటూ వచ్చేసింది. జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో మైనార్టీ ఓటర్లు కీలకం కావడంతో.. వారిని ఆకట్టుకునేందుకు మంత్రి వర్గంలోకి మైనార్టీ నేతను తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ కేబినెట్‌లో మైనార్టీ లేరు. అందుకే ఆ లోటును భర్తీ చేయాలని నిర్ణయించారు. ఇటీవల మహేష్ కుమార్ గౌడ్ కూడా కేబినెట్ లోకి మైనార్టీని తీసుకుంటారని చెప్పారు. అయితే ఇంత వేగంగా నిర్ణయం తీసుకుంటారని అనుకోలేకపోయారు. అజహరుద్దీన్ ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా సిఫారసు చేశారు. ఆ సిఫారసును గవర్నర్ ఇంకా ఆమోదించలేదు. అంటే ఆయన అధికారికంగా ఎమ్మెల్యే కాదు. అయినప్పటికీ మంత్రిగా ప్రమాణం చేయించాలని నిర్ణయించారు. అజహరుద్దీన్ కు ఇది జాక్ పాట్ లాంటిదే అనుకోవచ్చు.
క్రికెటర్ గా రిటైరన తర్వాత రాజకీయాల్లోకి వచ్చి ఉత్తరప్రదేశ్ నుంచి ఓ సారి గెలిచారు. రాజస్థాన్ నుంచి మరోసారి పోటీ చేసి ఓడిపోయి..తెలంగాణ రాజకీయాల్లోకి వచ్చారు. కానీ ఆయన ఎప్పుడూ పెద్దగా యాక్టివ్ గా లేరు. హైకమాండ్ వద్ద పలుకుబడి ఉన్న నేతగా ఆయనకు అవకాశాలు వస్తున్నాయి. పేరున్న మైనార్టీ నేత కావడం కలసి వస్తోంది.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎంపీ చామల కిరణ్ కుమార్, నవీన్ యాదవ్ విస్తృత ప్రచారం....





**తెలుగు వెలుగు. ప్రతినిధి కూకట్పల్లి**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో నీ ఎల్లారెడ్డిగూడలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్ కుమార్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో అడుగడుగునా కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు అభ్యర్థి విజయానికి కారణం అవుతాయని జోష్యం చెప్పారు.

# బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాగిరెడ్డి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
మాజి మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అద్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి, బి ఎన్ రెడ్డి, మాజీ ఎం ఎల్ సి ఏ. నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్లోని జన్మభూమి కాలనీ లో కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పాదయాత్ర...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీలో డ్రైనేజ్, సీసీ రోడ్లకు సంబందించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీలో బుధవారం పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జన్మభూమి కాలనీ లో ఇప్పటికే రోడ్లు, డ్రైనేజ్, త్రాగునీరు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. కొంతమేర డ్రైనేజ్ ,సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని కూడా త్వరలో పూర్తిచేస్తామని అన్నారు. జన్మభూమి కాలనీకి ఇప్పటికే మూడు వందల మీటర్ల డ్రైనేజి లైన్ శాంక్షన్ అయ్యి ఉంది కాబట్టి వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించి అతిత్వరలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కొన్ని గల్లీలలో నిర్మాణ దశలో ఉన్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలియచేసారు. డ్రైనేజీ లైన్స్ నిర్మాణ పనులు పూర్తైయినా తరువాత సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివ, రెహ్మాన్, నాగరాజు, బాలకృష్ణ, రాము, బీముడు,మహేష్, తిరుపతి, రామకృష్ణ, శివ, ప్రవీణ్, పెద్ద రాజు, సోమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌కమింగ్ కాల్స్‌కు మొబైల్ స్క్రీన్లలో వ్యక్తి పేరు




మార్చి నెలకల్లా అందుబాటులోకి తెచ్చేందుకు టెలికాం కంపెనీలు సన్నాహాలు మొబైల్‌లో సేవ్ చేయని నెంబర్ నుండి కాల్ వస్తే కేవలం నెంబర్ మాత్రమే వచ్చేది వ్యక్తి పేరు కోసం ట్రూకాలర్ వంటి థర్డ్ పార్టీ యాప్స్‌ను ఉపయోగించేవాళ్ళం కానీ మార్చి నుండి నెంబర్ ఎవరి గుర్తింపు కార్డుపై తీసుకుంటే వారి పేరు ఫోన్ చేసినప్పుడు వచ్చే విధంగా సన్నాహాలు ఈ సేవలు దేశవ్యాప్తంగా వచ్చే ఏడాది మార్చి నాటికి అందుబాటులోకి రానున్నట్లు సమాచారం.....

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం అక్టోబరు 30 2025

## భారీ వర్షాల కారణంగా సంగారెడ్డి జిల్లా,నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విజ్ఞప్తి



**సంగారెడ్డి అక్టోబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి**
భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన దృష్ట్యా అత్యవసరమైతే తప్ప ఇండ్లలో నుంచి బయటకు రావద్దని కోరారు .విద్యుత్ సరఫరాలో అంతరాయం, తీగలు తెగిపడటం, వరద నీరు నిలిచి పోవడం, చెట్లు కూలిపోవడం వంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు...
రోడ్లపై నీటితో నిండిన గుంటలు ఉండటం, జారిపడటం వంటివి జరిగే అవకాశాలు ఉన్నందున వాహనదారులు డ్రైవింగ్ లో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.మున్సిపల్ వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, శానిటేషన్ తదితర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఓపెన్ నాలాలు పొంగి వరదనీరు సమీపంలోని కాలనీలు, ఇండ్లలోకి చేరకుండా పర్యవేక్షణ చేయాలని వెల్లడించారు.
ప్రధాన రోడ్లతో పాటు కాలనీలు, బస్తీలలో ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా, సాఫీగా నీటి ప్రవాహం జరుగుతుందన్నారు

## సైబర్ క్రైమ్ పోలీసులను మరోసారి ఆశ్రయించిన చిరంజీవి....



AI సాయంతో తన ప్రతిష్ఠను దెబ్బ తీసేలా డీప్ ఫేక్ వీడియోలు, ఫొటోలు రూపొందిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోర్టును ఆశ్రయించి.. హైదరాబాద్ సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేసిన చిరంజీవి....అయితే మరోసారి తనపై సోషల్ మీడియాలో తనపై అభ్యంతరకరమైన పోస్టులు పెడుతున్నారంటూ ఫిర్యాదు....ఈ మేరకు ఓ ఎక్స్ ఖాతాను జోడిస్తూ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన చిరంజీవి....ఫిర్యాదు చేసినా ఇంకా ఇలాంటి పోస్టులు పెడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరిన చిరంజీవి....దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు....

## ఏపీలో తుపాన్ బాధితులకు ఒక్కొకరికి రూ.1000 ఆర్థిక సాయం ప్రకటించిన ప్రభుత్వం



పునరావాస కేంద్రాలకు వచ్చిన బాధితులకు ఒక్కొకరికి రూ.1000 చొప్పున ఆర్థిక సాయం చేయాలని ఆదేశాలు జారీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు ఒక కుటుంబంలో ముగ్గురి కంటే ఎక్కువ మంది ఉంటే గరిష్టంగా రూ.3000 ఇవ్వాలని అధికారులకు సూచన....

## సంగారెడ్డి మున్సిపాలిటీ కి 18 కోట్ల 70 లక్షలు, సదాశివపేట మున్సిపాలిటీ కి 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మంజూరు చేయించిన నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి అక్టోబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి**
...సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ లకు కలిపి 37 కోట్ల 40లక్షలకోట్ల రూపాయల మంజూరు

**త్వరలో ప్రారంభం కానున్న పనులు**
సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ లలో పలు అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో జగ్గారెడ్డి 37 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఈ అభివృద్ధి పనులకు సంబంధించి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కిందనిధులు విడుదల చేస్తూప్రభుత్వం జి.ఓ విడుదల చేసింది
సదాశివ పేట మున్సిపాలిటీ లో పనుల వివరాలు
.... సి సి రోడ్లు, డ్రైన్ ల నిర్మాణం
... సదాశివపేట మున్సిపాలిటీ లోని ఊబ చెరువు



సుందరీకరణ కోసం 1.5 కోట్లు
.... గాంధీ చౌక్ సుందరీకరణ కోసం 50 లక్షలు
... అయ్యప్ప టెంపుల్ నుండి పిస్ఎంఎల్ వరకు సెంట్రల్ మీడియం, సెంట్రల్ లైటింగ్ కోసం 1.6 కోట్లు
... డబుల్ బెడ్ రూం పరిసరాల్లో కనీస సౌకర్యాల కోసం 50 లక్షలు
... మున్సిపాలిటీ పరిధి లో హై మాస్ట్ లైటింగ్ ఏర్పాటు కోసం 30 లక్షలు
... గురు నగర్ కాలనీ లో పార్క్ డెవల్మెంట్ కోసం 50 లక్షలు
...సంగారెడ్డి మున్సిపాలిటీ లో చేపట్టబోయే పనులు
విలీన గ్రామాల్లోని సి రోడ్ల కోసం 2 కోట్ల రూపాయ లు
సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధి లోఇంటర్నల్ సి సి రోడ్లు 8.26 కోట్లుసంగారెడ్డి మున్సిపాలిటీ పరిధి లో వరద నీరు మళ్లింపు కోసం ప్రత్యేక డ్రైన్ ల నిర్మాణం కోసం 5.09 కోట్లు
మున్సిపాలిటీ పరిధి లో V పార్క్ ల అభివృద్ధి కోసం 1 కోటి 35 లక్షలు
సంగారెడ్డి పట్టణం లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం 2 కోట్లు

## మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే ఊరుకునేది లేదు నవీన్ యాదవ్

**జూబ్లీహిల్స్ (తెలుగు వెలుగు ప్రతినిధి ) అక్టోబర్ 29**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ని ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ లీగల్ సెల్ విభాగం- న్యాయవాదులు..ఇటీవల సోషల్ మీడియాలో ఆయనపై జరుగుతున్న తప్పుడు ప్రచారం, అసత్య పోస్టులు, నిజం లేని ఆరోపణలతో కూడిన కేసులను తీవ్రంగా ఖండించారు..వారు మాట్లాడుతూ, నవీన్ యాదవ్ ప్రజాదరణను తట్టుకోలేక కొందరు అసత్యాలను వ్యాప్తి చేస్తున్నారని, ఇలాంటి దుష్ప్రచారం చేసే వారు, ఆ పోస్టులను ఫార్వర్డ్ చేసిన వ్యక్తులు సహా అందరిపైనా చట్టపరమైన చర్యలు, ముఖ్యంగా డిఫమేషన్ (Defamation) డ్యామేజస్ (Damages) కేసులు నమోదు చేస్తామని



హెచ్చరించారు..ఈ సందర్భంగా టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధం. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని తప్పించుకోనివ్వము” అని స్పష్టం చేశారు..ఈ సమావేశంలో మోమిన్ గారు,



సుధీర్ గారు, చౌహన్ , ఇతర ప్రముఖ అడ్వకేట్లు పాల్గొని, నవీన్ యాదవ్ కి తమ పూర్తి మద్దతు ప్రకటించారు..ఇది న్యాయం సత్యం కోసం న్యాయవాద సమాజం ఏకమై నిలిచిన స్పష్టమైన సంకేతమని పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయం ఖాయం... డాక్టర్ శిరీష రెడ్డి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని బిజెపి కేపిహెచ్బి డివిజన్ సీనియర్ మహిళ నాయకురాలు డాక్టర్ శిరీష రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు బిజెపి గెలిపిస్తారని అన్నారు. హైదరాబాదులో మజ్లిస్‌ను ఆపాలంటే బీజేపీని గెలిపించాలని ఆమె కోరారు. ప్రజల్లో బీజేపీని గెలిపించాలనే ఆలోచన ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా



కంపు వాసనలు, గతుకుల రోడ్లు ఏ పేదవాడిని కదిలించినా మమ్మల్ని పట్టించుకునే వారే లేరని ఆవేదన చెందుతున్నారని అన్నారు. జూబ్లీహిల్స్‌కు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేసిందేమీ లేదని ఆరోపించారు.2028లో జరిగే సాధారణ ఎన్నికల్లో బీజేపీ గెలిచేందుకు జూబ్లీహిల్స్



నాంది కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేపీహెచ్బీ డివిజన్ బీజేపీ కన్వీనర్ గురు ప్రసాద్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలి. పొన్నం అనిల్ కుమార్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 29**
కరీంనగర్ లో పోలీస్ ల నిర్బంధాల మధ్య బిఆర్ఎస్వి తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కి భారీగా విద్యార్థులు తరలి వచ్చారు. 2000 మంది విద్యార్థులు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు బారీ ర్యాలీ నిర్వహించారు.
అక్కడ కలెక్టరేట్ ముందు విద్యార్థులు వారికి రావలసిన పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ గర్జించారు.
ఈ సందర్భంగా జిల్లా మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక తుగ్లక్ పాలన నడుస్తుందని విద్యాశాఖని సీఎం తన దగ్గరనే పెట్టుకుని ఎలాంటి రివ్యూ లు లేకుండా ఎవరు ఏది ప్రశ్నించినా స్పందించకుండా నియంత పాలన కొనసాగిస్తున్నాడని తెలంగాణ రాష్ట్రం లోని విద్యార్థులు పట్ల ఈ ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని అన్నారు . సీఎం ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల కొరకై పోరాటంలో బి ఆర్ ఎస్ వి ముందుండి అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకుని సీఎం కన్ను తెరిచి బుద్ధి తెచ్చుకునే వరకు రాష్ట్రాన్ని




రణరంగం చేసి వెంబడిస్తామని హెచ్చరించారు .
కరీంనగర్ లో ఎక్కడా లేని విధానంగా పోలీస్లు విద్యార్థుల ను ఎక్కడికక్కడ అడ్డుకున్నారనీ ,కళాశాలల యాజమాన్యాలను బెదిరించారని కానీ నిర్బంధాలనన్నింటినీ తెంచుకుని ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలియ చేశారు .పోలీస్ ల లాటి లు తూటా లు విద్యార్తుల ఉద్యమాలకు అడ్డు కాలేవని నిరూపించారని అన్నారు .
బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ ధ్యావ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం బాగుపడలేదని ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఆర్తనాదాలతో చెలగాటం ఆడుతోందని వారి ఉద్యమ పోరాటం ఒక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందని ఇప్పుడు కూడా ప్రభుత్వం స్పందించకపోతే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు .
ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ ధ్యావ మధుసూదన్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, బండారపు అజయ్ కుమార్ గౌడ్ , శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్ , నగర అధ్యక్షులు ఆ బొంకూరి మోహన్ , శాతవాహన జాక్ నేత చెన్నమల్ల చైతన్య ,ఆరే రవి గౌడ్ , నియోజక వర్గ యూత్ అధ్యక్షులు గంగాధర చందు , నారదాసు వసంత్ ,వడ్లకొండ పరుశురామ్ , రవి తేజ మున్నా ,బండ వేణు యాదవ్ , ధీరజ్ , పబ్బతి శ్రీనివాస్ రెడ్డి,ఆవుల తిరుపతి , ఒడ్నాల రాజు , ఆలేటి శ్రీరామ్ , సుమంత్ , ఓంకార్ , మణి దీప్ నాయుడు , దినేష్ , తరుణ్ , రావణ్ , కొమ్ము నరేష్ , వొల్లాల శ్రీకాంత్ , అనిల్ , కౌశిక్ , సంపత్ , హరీష్ , శివ , అకిల్ , అంజి , ప్రశాంత్ , సురేష్ , శ్రీకాంత్ , అనిల్ , సుమంత్ , వినయ్ , శ్రీధర్ , తిరుపతి , జగదీష్ , కైఫ్ ,సాయి తదితరులు జిల్లా లోని బి ఆర్ ఎస్ వి, బి ఆర్ఎస్ వై నాయకులు పాల్గొన్నారు .

## వేములవాడలో కుండపోత వర్షం

### – ఇబ్బంది పడ్డ ప్రజలు, వాహనదారులు, చిరు వ్యాపారులు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంతోపాటు పరిసర గ్రామాల్లో బుధవారం ఉదయం నుండి ఒక మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిశాయి. వర్షాల కారణంగా ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు చాలా



ఇబ్బంది పడ్డారు. రోడ్లపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు వర్షం అడ్డంకిగా మారింది. స్కూల్ నుంచి పిల్లలను తీసుకురావడానికి విద్యార్థుల తల్లిదండ్రులు అవస్థలు పడ్డారు. కురిసిన కుండపోత వర్షంతో వాగులు, వంకలు, ఒర్రెలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ప్రజలకు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.

## ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పిల్లలకు అవగాహన సదస్సు కల్పించిన ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతికుమార్

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట అక్టోబర్ 29**
ఇల్లందకుంట మండలం లో గల టేకుర్తి మోడల్ స్కూల్ లో సీపీ ఉత్తర్వుల మేరకు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ ,సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా పాఠశాల లోని పిల్లలకి అవగాహన సదాసు నిర్వహించారు,భారతదేశ ఉక్కు మనిషి గా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు చేసిన కృషి ,ఐక్యత సమగ్రత భారతదేశ ఏకీకరణ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర గురించి వివరింవారు .సైబర్ క్రైమ్ డ్రగ్స్ పై పలు అంశాల పై కూడా సూచనలు అందించారు .మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన విద్యార్థులకి ఇల్లంతకుంట ఎస్ఐ క్రాంతికుమార్ బహుమతులని అందజేశారు .







## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత రేషన్ – అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం

**తెలుగు వెలుగు అమరావతి,అక్టోబర్29**
తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. తుపాను బాధిత కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని ఉచితంగా ఇవ్వాలని ఆదేశించింది. నిత్యావసర సరుకుల పంపిణీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు నిత్యావసరాలను ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించిన విధంగా అధికార యంత్రాంగం నిత్యావసరాలను సమకూర్చిందని చెప్పారు. బియ్యం 25 కేజీలు (మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు), కందిపప్పు కేజీ, పామాయిల్ ఒక లీటర్, ఉల్లిపాయలు కేజీ, బంగాళాదుంపలు కేజీ, పంచదార కేజీ చొప్పున అందిస్తారన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలను అనుసరించి ఆ శాఖ అధికార యంత్రాంగం అన్ని రేషన్ షాపులకు వీటిని చేర్చిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని 14,415 రేషన్ షాపుల్లో 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3424 మెట్రిక్ టన్నుల పంచదారతో పాటు ఇతర నిత్యావసరాలను పంపిణీకి సిద్ధంగా ఉంచారన్నారు. నిత్యావసరాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి సత్య అనగాని సహాయ చర్యలను, ఆహారం, నిత్యావసరాల పంపిణీని సమన్వయం చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

తెలుగు-వెలుగు

గురువారం అక్టోబరు 30 2025

# కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి అధిక మొత్తంలో కేంద్ర నిధులు. బండి సంజయ్

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 29

- 15వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్ల .
- అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్
- కేంద్ర పథకాల నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దు
- ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం
- పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు
- మంజూరైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు.

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్%డ%మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కేంద్ర



హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజూరాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5 వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయని అన్నారు.

పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు





మళ్లిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజువారి నివేదికల సమర్పించేందుకు ఉచితంగా ట్యాబ్ అందజేస్తామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.

ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. తన క్షేత్రస్థాయి పర్యటనలో అనేక పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని వెల్లడించారు. కస్తూరిబా పాఠశాలల్లో సిబ్బంది వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని సూచించారు. మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా వారికి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల్లో ఉందని అన్నారు.

ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండండి..ప్రణవ్..

తెలుగు వెలుగు ప్రతినిధి హుజూరాబాద్ అక్టోబర్ 29

- ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ప్రణవ్ సూచన.
- ఐకెపి,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు..



రాష్ట్రానికి మొంథా తుఫాను ప్రభావం మరో రెండు రోజులు ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో,చలి గాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని దీని దృష్ట్యా హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా ఇది వరి కోతల సమయం కాబట్టి పత్తి,వరి రైతులు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు చెప్పే సూచనలను పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ మేరకు ధాన్యం కొనుగోలు విషయంలో త్వరితగతిన పూర్తి చేయాలని రైతులకు ఇబ్బంది కలగకుండా టార్పలిన్ కవర్లు అందించాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.

## శీలం రాజ్ కుమార్ మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదు...

- సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

తెలుగు వెలుగు ప్రతినిధి మంథని అక్టోబర్ 29



మంథని, అక్టోబర్ 29 : శీలం రాజేశ్వరి-దేవేందర్ ల కుమారుడు రాజ్ కుమార్ మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత సంవత్సరం మంథని లోని శ్రీపాదకాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో శ్రీపాదకాలనీకి చెందిన హమాలి సోదరులకు రాజ్ కుమార్ కు మధ్య పాత కక్షలతో గొడవ పెట్టుకుని ఒకరి పై ఒకరు దాడులు చేసుకుని ఒకరి పై ఒకరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నారని, దీనితో కొంత మంది పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అయితే రాజ్ కుమార్ ఆత్మ హత్య ప్రయత్నం చేయడంతో గత సంవత్సరం పాటు చికిత్స పొంది గత నెలలో మృతి చెందటం జరిగిందని పేర్కొన్నారు. హమాలీలకు రాజ్ కుమార్ కు మధ్య జరిగిన గొడవ విషయం లో నేను ఎక్కడ కూడా జోక్యం చేసుకోలేదని తెలిపారు. రాజ్ కుమార్ మృతి తర్వాత నాకు గిట్టని కొంత మంది ప్రోద్భలంతో నాపై ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు. రాజ్ కుమార్ మృతి తో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని నాకు ఎటువంటి సంబంధం లేదని మీ ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నాను. చట్టంపై, పోలీసులపై నాకు గౌరవం ఉందని, రాజ్ కుమార్ మృతి సంఘటనపై పూర్తి విచారణ జరుపాలని కోరుతున్నాను.

## సిఎస్ఆర్ నిధులతో ఏరియా ఆసుపత్రికి పరికరాలు

- రాజకీయాలు ఎన్నికల వరకే... అభివృద్ధి చేయడమే మాపార్టీ సిద్ధాంతం
- పరికరాలను పరిశీలించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, చెన్నమనేని వికాస్ రావు
- ఏరియా ఆసుపత్రిలో సేవలపై హర్షం

తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ



కేంద్ర ప్రభుత్వ సిఎస్ ఆర్ నిధులతో వేములవాడ ఏరియా ఆసుపత్రికి కోటి రూపాయలతో వివిధ రకాల పరికరాలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందించారు. బుధవారం ఆ పరికరాలను రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే ఉంటాయని, ప్రజలకు అభివృద్ధి చేయడమే బీజేపీ పార్టీ సిద్ధాంతమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి అందించిన వివిధ పరికరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచి౦చారు

# పోరాటాలతోనే కల్లుగీత వృత్తి రక్షణ

- కల్లుగీత కార్మిక సంఘం ఘనంగా 68వ వార్షికోత్సవ సభ
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు మరిచింది
- 68 సంవత్సరాలుగా పోరాడుతునే ఉన్నాం
- ప్రభుత్వం కల్లుగీత వృత్తిని ఆదుకోవాలి
- జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్

తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనిసుందరయ్య భవనంలోబుధవారం కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం జిల్లా అధ్యక్షులు.ఎస్ ఆశన్న గౌడ్ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మరియు గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క నాగరాజు గౌడ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి జయరాజు, జిల్లా చేతివృత్తి సంఘాల నాయకులు ఎం నర్సింలు, మాట్లాడుతూ. కల్లుగీత కార్మిక సంఘం 1957లో ప్రారంభమై అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించడం జరిగిందని నాటి నుండి నేటి వరకు వృత్తి





రక్షణ కోసం కార్మికుల ఉపాధి కోసం గౌడ కులస్తుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ వేలం పాటలను రద్దుచేసి , కల్లు సొసైటీలను ఏర్పాటు చేయడం (టి ఎఫ్ టి)లైసెన్సులను మంజూరు చేయడం , ఈత తాటి చెట్ల పెంపకానికి 560 జీవో ప్రకారం 5 ఎకరాల భూమి ఇవ్వడం , పెన్షన్ మంజూరు చేయడం గీతా కార్మికులు మరణిస్తే ఎక్స్గ్రేషియా ను ప్రభుత్వం ఇవ్వడం , ఈత తాటి చెట్లు నరికి వేసిన వారిపై కేసులు పెట్టించడం , కల్లుగీత పారిశ్రామిక సహకార కార్పొరేషన్ను ఏర్పాటు చేయడం , ప్రభుత్వంకు కట్టవలసిన మూడు రకాల పన్నులను రద్దు చేయించడం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం లైసెన్స్ రెన్యువల్ను 10 సంవత్సరాలకు పెంచడం బీసీ కార్పొరేషన్ నుంచి ఆర్థిక సహాయాన్ని అందించడం హైదరాబాదులో నీరాకేఫ్ ఏర్పాటు చేయడం ఇలాఅనేక జీవోలను చట్టాలను సాధించిన ఘనత కల్లుగీత కార్మిక సంఘానిదని

వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని, అర్హులైన కల్లుగీత కార్మికులందరికీ 4000 పెన్షన్ ఇవ్వాలని, అక్రమమద్యం బెల్టు షాపులను నిర్మూలించాలని, ప్రతి సొసైటీకి చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, వారు డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో గీత వృత్తి.రక్షణ కోసం ఉపాధి కోసం గౌడ సంక్షేమం కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్, జిల్లా నాయకులు, శ్రీనివాస్ గౌడ్ కృష్ణ గౌడ్ రామా గౌడ్ వెంకటేశం గౌడ్ యాద గౌడ్ భూమా గౌడ్ సతీష్ గౌడ్, చిన్న గౌడ్ మల్లేశం గౌడ్ సత్యనారాయణ గౌడ్ వీరేశం గౌడ్, నవీన్ గౌడ్ రవి గౌడ్ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చూసుకోవాలి
- ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల

భారీ వర్షాల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి అతి భారీ కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఈఈ పీఆర్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎగువ మానేరు, మధ్య మానేరు, మూలవాగు మానేరు వాగు తదితర పరిసర ప్రాంతాల్లోకి రైతులు, ప్రజలు వెళ్లకుండా నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టాన్ని అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఆర్



అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ పరిధిలోని కాజ్వేలు, కల్వర్టల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటే తమ సిబ్బందితో వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. బ్రిడ్జిలు, రహదారులు ఏమైనా దెబ్బతింటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, కావాల్సిన మరమ్మతులు చేయాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల బాధ్యులు ఆయా శాఖల అధికారులు తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంకా వరి కోతలు మొదలు పెట్టిన రైతులు మరో మూడు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు. ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా చూడాలని, ఏమైనా నష్టం జరిగితే జిల్లా అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు

వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు పొంచి ఉంటాయని ఎంపీడీవోలు, ఎంపీవో లు పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని, నీరు నిలవకుండా నిల్వ ఉండకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు.

**కంట్రోల్ రూం ఏర్పాటు**

ఐడీఓసీ లో కంట్రోల్ రూం అందుబాటులో ఉంటుందని వర్షం, వరద ప్రభావిత ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 93986 84240 ను వరద ప్రభావిత ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# కడియం మార్క్ తో ఉమ్మడి వరంగల్ అభివృద్ధిలో మరో మైలురాయి

» క్రీడా పాఠశాల సాధనలో కడియం శ్రీహరి సంకల్పం - సాకారమైన జిల్లా క్రీడాకారుల స్వప్నం!

» ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలను సమన్వయం చేసి స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ముందడుగు వేసిన ఎమ్మెల్యే

» నవంబర్ 14 నాటికీ స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి పరిపాలన అనుమతులు జారీ చేసిన ప్రభుత్వం



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**
హన్మకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తాత్కాలిక ప్రాతిపదికన 14నవంబర్ 2025 నాటికీ క్రీడా పాఠశాల ఏర్పాటుకు పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల పక్షాన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు నెలవైన ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల ఏర్పాటు చేయాలి అనే సంకల్పంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్ని తానై ముందడుగు వేశారు. అందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను సమన్వయం చేసి వారితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రీడా పాఠశాల ఏర్పాటు అవశ్యకతను వివరించి సీఎం ని ఒప్పించి స్పష్టమైన హామీ తీసుకున్నారు. అదే తడువుగా కడియం శ్రీహరి గత కొన్ని నెలలుగా ఈ ప్రాజెక్టు కోసం అనేక సార్లు జిల్లా ఎమ్మెల్యేల సమన్వయంతో జిల్లా కలెక్టర్ మరియు అధికారుల సహకారంతో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో తాత్కాలిక క్రీడా పాఠశాల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, మారమ్మత్తులు, వసతి సదుపాయాలను పూర్తి చేయించారు. హన్మకొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల శాశ్వత మరియు తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసేందుకు పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శాశ్వత నిర్మాణాలు ఏర్పాటు అయ్యే వరకు తాత్కాలిక ప్రాతిపదికన హన్మకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వులలో పేర్కొంది. 14నవంబర్ 2025నాటికీ క్రీడా పాఠశాలను ప్రారంభించాలని అందుకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. క్రీడా పాఠశాలను 2025-26 సంవత్సరానికి సంబందించిన 4వ తరగతి విద్యార్థులు 40మంది బాలురు, 40మంది బాలికలను కౌన్సిలింగ్ ద్వారా ఎంపిక చేసి ప్రారంభించనున్నట్లు అందుకు అవసరమైన సిబ్బంది, ఉపాధ్యాయులను మరియు కోచ్ లను వెంటనే నియమించు కోవాలని జిల్లా కలెక్టర్ కు, క్రీడా శాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, రెజ్లింగ్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, టెన్నిస్, క్రికెట్ విభాగలలో 4వ తరగతి విద్యార్థులకు శిక్షణ అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు, కోచ్ ల నియామకం చేయాలని తెలిపింది. 14 నవంబర్ 2025 నాటికి ప్రారంభం అయ్యే హన్మకొండ క్రీడా పాఠశాలలో 4వ తరగతి విద్యార్థుల ప్రవేశానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని అందుకు 6సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. విద్యార్థుల కౌన్సిలింగ్ నిర్వహణను హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో 6గురు సభ్యుల కమిటీ ఆధ్వర్యంలో బాలురకు 05 నవంబర్ 2025 రోజున, బాలికలకు 06 నవంబర్ 2025 రోజున కౌన్సిలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కు, క్రీడా శాఖ అధికారులను ఆదేశించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంత ప్రజల ఆకాంక్షల ప్రతిబింబంగా ఈ నిర్ణయం నిలుస్తుందని పేర్కొన్నారు. వరంగల్ నేల యువత ప్రతిభతో నిండిపోయిందని, ఇప్పుడు ఆ ప్రతిభకు వేదిక సిద్ధమైందన్నారు.
యువతకు ఇది సువర్ణావకాశం అని తెలిపారు. క్రీడా ప్రోత్సాహానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**
భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల్లో దాన్యాన్ని దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు తీసుకువెళ్లాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. రానున్న రెండు, మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు



వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాఫార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళవద్దని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. రైతులు పంటలను తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముంపు ప్రాంతాలు, వరద ప్రాంతాల్లో ఉన్న దాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తీసుకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ విభాగాలు, రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9052308621కు సమాచారం ఇవ్వాలని తెలిపారు

## సత్యనారాయణకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

» మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**
మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి చెందారు. బుధవారం ఈ విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హైదరాబాద్ లోని వారి



నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, లింగాల ఘనపూర్ మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, బ్రహ్మ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో.. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

» రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**



"మొంథా" తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యం పాడవకుండా రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య కీలకమైనది

- ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకుని చదువుకుంటే జీవితంలో సక్సెస్
- చైర్మన్ మోషన్ ఐఐటీ, నీట్
- జూనియర్ కాలేజ్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**
హన్మకొండ నయీమ్ నగర్ బ్లీస్ కన్వెన్షన్ హాల్ నందు కోటా రాజస్థాన్ మోషన్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య చాలా కీలకమైనది అని, ఇక్కడ ఏ విద్యార్థి అయ్యేతే క్రమశిక్షణ తో కష్టపడి తమ లక్ష్యాన్ని ఎంచుకొని చదువుతారో ఆ విద్యార్థి జీవితంలో కచ్చితంగా సక్సెస్ అవుతారని అన్నారు. మోషన్ కాలేజీ మొదటి బ్యాచ్ లో మెడిసిన్, ఐఐటీ సాధించిన ఐదుగురు విద్యార్థులను ఘనంగా సత్కరించి, మెమంటో తో పాటు ప్రతి ఒక్కరికి ప్రోత్సాహంగా 5000/- రూపాయలు కాలేజీ



యాజమాన్యం అందివ్వడం జరిగింది. గతంలో వరంగల్ నుండి చాలా మంది విద్యార్థులు ఐఐటీ, మెడికల్ సీట్లు సాధించుట కోసం హైదరాబాద్ లోని కార్పొరేట్ కాలేజీ లో అడ్మిషన్స్ తీసుకొని వారు, ఇప్పుడు దేశంలోనే ఐఐటీ, నీట్ కోచింగ్ కోసం అగ్రగామి సంస్థ అయిన మోషన్ రాజస్థాన్ కోటా బ్రాంచ్ హన్మకొండలో స్థాపించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు వరంగల్ లోని విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల చేసే డాన్సులకు అందరు కేరింతల కొట్టారు, విద్యార్థుల చేసే సంస్కృత కార్యక్రమంలు అందరినీ అలరించారయి. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనుజ్ కపూర్, ప్రదీప్ పాఠక్, సురేందర్ సాహు, మిథున్, ఇంటర్ అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, లాండిగ రమేష్, కాలేజీ స్టాఫ్ తాళ్లపెల్లి రమేష్, మండల రాజు, లక్ష్మణ్, శనిగరపు సుమన్, రచ్చ కుమార్, అరుణ, మౌనిక, కడారి అనిల్,మధు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

» వరంగల్,హనుమకొండ జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎంపీ డా.కడియం కావ్య

» లోతట్టు ప్రాంత వాసులను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

» రైతులకు పంట నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

» అన్ని శాఖల సమన్వయంతో వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలి

» ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

» వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**
మొంథా తుపాను ప్రభావంతో వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజల భద్రతపై అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సూచించారు. జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్, పంచాయతీరాజ్, రోడ్డు భద్రత తదితర శాఖల అధికారులతో ఎంపీ డాక్టర్ కావ్య



టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరే ప్రమాదం ఉన్న గ్రామాలు, కాలనీల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, చెరువులు, వంతెనల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి అని ఎంపీ సూచించారు. రైతుల పంటలకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల నేపథ్యంలో ఎవరూ చేపలు పట్టడానికి, నీటి ప్రవాహాల వైపు వెళ్లరాదని ఎంపీ ప్రజలను హెచ్చరించారు.అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని, అత్యవసర సహాయార్థం అధికారులు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్లకు సంప్రదించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సహాయక బృందాలను సిద్ధం చేయాలని, అవసరమైన ఆహారపదార్థాలు, వైద్య సాయం, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని కలెక్టర్లకు ఎంపీ డా.కడియం కావ్య సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

» నవంబర్ 2న బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం

» నవంబర్ రెండవ వారంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లా కేంద్రాలలో నిరసన దీక్షలు

» నవంబర్ మూడో వారంలో రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు, ప్రదర్శనలు

» బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**
తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని దశలవారీగా చేపట్టి..బీసీ రిజర్వేషన్లను 42 శాతం సాధించేంతవరకు బీసీ ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చే వరకు బీసీల పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ ఉద్యమ కార్యాచరణను వేముల మహేందర్ గౌడ్ ఈ సందర్భంగా వెల్లడించారు. బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు అక్టోబర్ 18న జరిగిన రాష్ట్ర బంద్ చరిత్ర సృష్టించిందని, బీసీల బంద్ దేశ పాలకుల గుండెల్లో గుబులు రేపిందని, తెలంగాణలో ఉన్న బీసీల బలమేందో..బలగమేందో దేశం మొత్తం చవి



చూసిందన్నారు. బీసీ రిజర్వేషన్ ఉద్యమాన్ని గల్లి నుండి ఢిల్లీ వరకు ఉధృతం చేయడానికి వచ్చే నెల నవంబర్ 2న హైద్రాబాద్ లోని కళింగ భవన్ లో బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నవంబర్ రెండవ వారంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలలో నిరసన దీక్షలు ఉంటాయన్నారు. నవంబర్ మూడవ వారంలో పల్లె నుండి పట్నం వరకు భారీ ర్యాలీలు, ప్రదర్శనలు చేసిన తర్వాత..బీహార్ ఎన్నికలు ముగిసిన వెంటనే ఢిల్లీకి వెళ్లి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని బీసీ జేఏసీ కోరనున్నట్లు మహేందర్ గౌడ్ తెలిపారు. అదేవిధంగా రాజకీయ పార్టీలకతంగా బీసీ జేఏసీని విస్తృతపరిచి, కలిసి వచ్చే వారందరిని కలుపుకొని రిజర్వేషన్ల ఉద్యమాన్ని గతంలో నిర్వహించిన మండల కమిషన్, మురళీధర్ రావు కమిషన్ ఉద్యమాలతో పాటు తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ ఉద్యమాన్ని నిర్వహించేందుకు బీసీ జేఏసీ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లనను పెంచడానికి రాజ్యాంగ సవరణ ఒకటే పరిష్కార మార్గమన్నారు. రాజ్యాంగ సవరణ జరగడానికి కేంద్రంలోని బిజెపి, ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్, రెండు పార్టీల మీద ఒత్తిడి తీసుకవచ్చి శాశ్వతంగా ఎస్సీ, ఎస్టీలకు ఉన్న విధంగానే బీసీలకు రిజర్వేషన్లను కల్పించడానికి ఉద్యమ కార్యాచరణను బీసీ జేఏసీ రూపొందిస్తుందన్నారు. బీసీ జేఏసీ రిజర్వేషన్ల సాధన కోసం స్వతంత్ర ఉద్యమాన్ని చేపడుతుందని, ఈ క్రమంలో కలిసివచ్చే రాజకీయ పార్టీలు, సంస్థలు, ప్రజాస్వామ్య లౌకిక శక్తుల మద్దతు తీసుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి పెంచడానికి సకల జనులతో రైలు రోకో, రహదారుల దిగ్బంధంలాంటి కార్యక్రమాలు చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతం సాధించేందుకు బీసీ జేఏసీ నిరంతరం పోరాడుతుందన్నారు.

# డీప్‌ఫేక్ మోసాలకు 'సేఫ్ వర్డ్'.. సజ్జనార్ కీలక సూచన

» డీప్‌ఫేక్ మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక
» గొంతు, ముఖం మార్చి డబ్బులు డిమాండ్ చేస్తున్న కేటుగాళ్లు
» కుటుంబ సభ్యులతో 'సేఫ్ వర్డ్' ఏర్పాటు చేసుకోవాలని సూచన
» సందేహాస్పద కాల్స్ వస్తే రహస్య పదం అడగాలని వెల్లడి
» మోసాలు గుర్తిస్తే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**
టెక్నాలజీ సాయంతో విస్తరిస్తున్న డీప్‌ఫేక్ మోసాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రజలను అప్రమత్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి మనకు తెలిసిన వారి ముఖం, గొంతును సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి వాటి నుంచి రక్షణ పొందేందుకు 'సేఫ్ వర్డ్' (రహస్య పదం) ఒకటే సురక్షితమైన మార్గమని ఆయన సూచించారు. మోసం చేసే విధానం ఇదే సైబర్ నేరగాళ్లు మన కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల ముఖం, గొంతును ఏఐ టెక్నాలజీతో క్లోన్ చేస్తున్నారు. ఆ తర్వాత మనకు వీడియో లేదా ఆడియో కాల్ చేసి, తాము ఏదో అత్యవసర పరిస్థితుల్లో చిక్కుకున్నామని నమ్మించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అచ్చం మనకు తెలిసిన వారిలాగే మాట్లాడటంతో చాలామంది సులభంగా మోసపోతున్నారు. ఈ తరహా మోసాలు దేశవ్యాప్తంగా పెరిగిపోతున్నాయని, ఈ ఏడాది చివరి నాటికి వీటి వల్ల సుమారు రూ.70,000 కోట్ల నష్టం వాటిల్లవచ్చని 'పై-ల్యాబ్స్' నివేదిక అంచనా వేసినట్లు సజ్జనార్ పేర్కొన్నారు.'సేఫ్ వర్డ్' ఎలా పనిచేస్తుంది?
ఈ డీప్‌ఫేక్ మోసాల బారిన పడకుండా ఉండేందుకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు ముందుగానే ఒక 'సేఫ్ వర్డ్' లేదా రహస్య కోడ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ఎప్పుడైనా మీకు తెలిసిన వారి నంబర్ నుంచి గానీ, కొత్త నంబర్ నుంచి గానీ కాల్ వచ్చి డబ్బు అడిగితే, ముందుగా ఆ సేఫ్ వర్డ్‌ను చెప్పమని అడగాలి. వారు సరైన పదం చెప్పలేకపోతే అది మోసపూరిత కాల్ అని గుర్తించాలి. ఎలాంటి పరిస్థితుల్లోనూ వాస్తవాలు నిర్ధారించుకోకుండా డబ్బు పంపవద్దని ఆయన స్పష్టం చేశారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, కేవలం రూపం, స్వరం చూసి మోసపోవద్దని సజ్జనార్ హెచ్చరించారు. ఎవరైనా ఇలాంటి డీప్‌ఫేక్ కాల్స్ చేసి డబ్బులు అడిగితే, వెంటనే మోసమని గ్రహించి సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

# ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

» ప్రజాతంత్ర ఆలోచన వేదిక ఫౌండర్ తుపాకుల దశరథం
» ప్రజాతంత్ర ఆలోచన వేదిక ప్రోగ్రామర్ కన్వీనర్ పింగిలి అశోక్ రెడ్డి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**
రానున్న రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీచేసిన నేపథ్యంలో ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రజాతంత్ర ఆలోచన వేదిక ఫౌండర్ తుపాకుల దశరథం, ప్రజాతంత్ర ఆలోచన వేదిక ప్రోగ్రామర్ కన్వీనర్ పింగిలి అశోక్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 56వ డివిజన్ గోపాలపూర్ ఊర చెరువు సమీపంలోని కాలనీలో ప్రమాదం పొంచి ఉందని, అధికారులు ఇటువైపు తక్షణమే దృష్టి పెట్టి, నివారణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ముఖ్యంగా 56 డివిజన్ గోపాలపురం ఊర చెరువు డక్ట్ భూగర్భ జల సొరంగం లోకి చెత్తాచెదారం ఇరుక్కుపోయిందని, దీన్ని తొలగించకుంటే భూగర్భ జల సొరంగంలోకి నీళ్లు పోకుండా అడ్డుపడే ప్రమాదం ఉంది కనుక ఇరిగేషన్ మున్సిపల్ అధికారులు అప్రమత్తమై చెత్తను తొలగించవలసిందిగా అధికారులకు విన్నవించారు. మొంథా తుఫాన్ కారణంగా అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్ళవద్దని. అలాగే కరెంటు స్తంభాలను, విద్యుత్ వైర్లను, ట్రాన్స్ ఫార్మర్లకు దూరంగా ఉండాలని, మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలను చూసుకొని నడవాలని, ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్లకూడదని అదేవిధంగా పాత గోడలు, ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉన్న వాటిలో వెంటనే ఖాళీ చేసి సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని, వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్లే క్రమంలో విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. ఎక్కువ లోతు ఉన్న ప్రధాన రహదారుల వద్ద నీరు ప్రవహిస్తే వాహనదారులు, ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని, వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. ఎట్టి పరిస్థితుల్లో చిన్న పిల్లలను బయటకి పంపరాదని ఆయన ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితులలో సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. అదే విధంగా భారీ వర్షాల దృష్ట్యా వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రజలు అత్యవసర సహాయం కొరకు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టరేట్ 1800 425 3424, 9154225936, 1800425 1115 గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 1800 425 1980, 9701999676, విద్యుత్ కు సంబంధించిన సమస్యలను పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో 1800 425 0028 ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలని తుపాకుల దశరథం, పింగిలి అశోక్ రెడ్డి కోరారు.

# సైకిల్ రైడర్స్‌లో జోష్ నింపిన పోలీస్ కమిషనర్






**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు, యువత, విద్యార్థులు,చిన్నారులు, వృద్దులు,పోలీసులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ తో పాటు చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ పాల్గొన్న ఈ ర్యాలీ కి అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్ పచ్చా జెండా ఊపి ఈ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి అంబేద్కర్ సెంటర్, ఆదాలత్ సెంటర్, హన్మకొండ కలెక్టర్ కార్యాలయం నుండి తిరిగి ఇదే మార్గం నుండి నక్కలగుట్ట మీదగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు రైడర్స్ ను ఉత్సహపర్చారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీ పాల్గొన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావచ్చని, అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి మాట్లాడుతూ.. నిత్యం సైకిలింగ్ చేయడం మన ఆరోగ్యాన్ని పరి రక్షించుకోవచ్చని,సైకిలింగ్ చేయడం రోజు వారి అలవాటుగా మార్చు కోవాలని తెలిపారు.ఈ ర్యాలీలో అదనపు డిసిపి లు, శ్రీనివాస్, ప్రభాకర్, బాలస్వామి, ఏ ఎస్పీ శుభం, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నర్సింహా రావు, అనంతయ్య, నాగయ్య, సత్యనారాయణ, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జె పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

» 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**
రానున్న రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీచేసిన నేపథ్యంలో ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాలపై ఈ మేరకు ఇప్పటికే వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ - సయ్యద్ రజాలి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొంథా తుఫాన్ కారణంగా అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్ళవద్దని, అలాగే కరెంటు స్తంభాలను, విద్యుత్ వైర్లను, ట్రాన్స్ ఫార్మర్లకు దూరంగా ఉండాలని, మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలను చూసుకొని నడవాలని, ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్లకూడదని అదేవిధంగా పాత గోడలు, ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉన్న వాటిలో వెంటనే ఖాళీ చేసి సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని, వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్లే క్రమంలో విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. ఎక్కువ లోతు ఉన్న ప్రధాన రహదారుల వద్ద నీరు ప్రవహిస్తే వాహనదారులు, ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని, వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. ఎట్టి పరిస్థితుల్లో చిన్న పిల్లలను బయటకి పంపరాదని ఆయన ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితులలో సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. అదే విధంగా భారీ వర్షాల దృష్ట్యా వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రజలు అత్యవసర సహాయం కొరకు ఈక్రింది నెంబర్లను వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టరేట్ 1800 425 3424, 9154225936, 1800425 1115, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 1800 425 1980, 9701999676, విద్యుత్ కు సంబంధించిన సమస్యలను పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో 1800 425 0028 ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలని కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి కోరారు.

# గూఢచర్యానికి పాల్పడుతున్న వ్యక్తి పసిగట్టి అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు

**తెలుగు వెలుగు న్యూఢిల్లీ,అక్టోబర్29 :**
గూఢచర్యానికి పాల్పడడమే గాకుండా నకిలీ పాస్‌పోర్ట్ రాకెట్ నడుపుతోన్న 59 ఏళ్ల వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. విదేశీ అణు శాస్త్రవేత్తలతో అతడికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడి పేరు మహమ్మద్ అదిల్ హుస్సెనీగా గుర్తించారు.. ఇంకా రెండుమూడు మారుపేర్లతో విదేశాల్లోని అణుశాస్త్రవేత్తలను పలుమార్లు సంప్రదించినట్లు, పాక్ సహా పలు దేశాలకు పర్యటించినట్లు వెల్లడించాయి. అతడు భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నాడని అధికారులు అనుమానిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా అతడి నుంచి అసలు, నకిలీ పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారు. దేశ భద్రతలో కీలకమైన సంస్థలకు సంబంధించిన ఐడీ కార్డులు కలిగిఉన్నట్లు గుర్తించారు. అతడి నెట్‌వర్క్ ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పుర్ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తోందని, అక్కడ నకిలీ ఐడీలు, పాస్‌పోర్టులను తయారుచేస్తున్నారని తెలిపారు. రష్యా అణుశాస్త్రవేత్త నుంచి డిజైన్‌ను ఇరాన్ శాస్త్రవేత్తకు విక్రయించినట్లు దర్యాప్తులో భాగంగా అదిల్ వెల్లడించినట్లు సమాచారం. అలా వచ్చిన సొమ్మును దుబాయ్‌లో పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది.అదిల్‌తో పాటు అతడి సోదరుడు అక్తర్ సున్నితమైన సమాచారాన్ని విక్రయించి, నకిలీ పత్రాల ద్వారా పలు దేశాలకు చెందిన పాస్‌పోర్టులు పొందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అక్తర్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కేఫ్‌ను నడుపుతోన్న మరో అనుమాతుడిని అరెస్టు చేయగా.. నెట్‌వర్క్‌లో భాగమైన మిగిలినవారు పరారీలో ఉన్నారని పోలీసు అధికారి ప్రమోద్‌సింగ్ కుశ్వాహ్ మీడియాకు వెల్లడించారు. ఈ నెట్‌వర్క్ ద్వారా ఎంతమందికి నకిలీ పాస్‌పోర్టులు అందాయనే దిశగా పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**- వేముల మహేందర్ గౌడ్**



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**
రానున్న రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీచేసిన నేపథ్యంలో ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో చరవాణితో మాట్లాడారు. మొంథా తుఫాన్ కారణంగా అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్ళవద్దని. అలాగే కరెంటు స్తంభాలను, విద్యుత్ వైర్లను, ట్రాన్స్ ఫార్మర్లకు దూరంగా ఉండాలని, మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలను చూసుకొని నడవాలని, ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్లకూడదని అదేవిధంగా పాత గోడలు, ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉన్న వాటిలో వెంటనే ఖాళీ చేసి సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని, వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్లే క్రమంలో విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. ఎక్కువ లోతు ఉన్న ప్రధాన రహదారుల వద్ద నీరు ప్రవహిస్తే వాహనదారులు, ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని, వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. ఎట్టి పరిస్థితుల్లో చిన్న పిల్లలను బయటకి పంపరాదని ఆయన ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితులలో సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్**


**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**



వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం మొంథా తుఫాన్ తీవ్రస్థాయిలో బలపడుతున్న నేపథ్యంలో రేపు, ఎల్లుండి భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్న సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రజలను కోరారు. భారీ వర్షాలతో వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయి. అందువలన అత్యవసరం అయితేనే ప్రజలు ఇంటి నుండి బయటకు రావాలని, విద్యుత్ స్తంభాలు తాకరాదు, చెట్ల కింద, శిధిలా భవనాల కింద లోతట్టు ప్రాంతాలలో ఉండకూడదు, అత్యవసర సమయాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇస్తే అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపడతారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎదైనా ఇబ్బందులు ఉంటే నా దయల్ యువర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి కాల్ చేస్తే నా వ్యక్తిగత సహాయక సిబ్బంది మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహాయక చర్యలు తీసుకునే విధంగా కృషి.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

» ఎకరాకి రూ 40వేల నష్టపరిహారం చెల్లించాలి
» హుజురాబాద్ పిఎసిఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల వల్ల కోతకు వచ్చిన వరి, పత్తి తదితర పంటలకు ఎంతో నష్టం వాటిల్లుతుందని, ఎకరాకు 40 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హుజురాబాద్ సింగిల్విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా అకాల వర్షాలతో కోతకు వచ్చిన వరి పంటలు గింజలు నేలరాలి రైతులు తీవ్ర ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. కొంతమంది రైతులు కోసిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి కుప్పలు పోయేగా సకాలంలో కొనుగోలు జరగకపోవడంతో వర్షానికి తడిసి ధాన్యం ముద్ద అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని మీ శరత్ గా కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం ముద్దు నిద్ర వీడి రైతులను ఆదుకునేందుకు తక్షణమే తగిన చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ఉచితంగా టార్పలిను కవర్లు ఇచ్చి కోసి ఆరబెట్టిన ధాన్యం తడవకుండా రక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అకార వర్షాలకు నష్టపోయిన రైతులను, ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కొండారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రానున్న నాలుగురోజులు చాలా కీలకం ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్న మంత్రి సత్యకుమార్

**తెలుగు వెలుగు అమరావతి,అక్టోబర్29**
మొంథా తుఫాను దృష్ట్యా రాబోయే నాలుగు రోజులు చాలా కీలకమైనవని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యా, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మొంథా తుఫానుతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. పై నుంచి కింది స్థాయి అధికారుల వరకు సీఎం చంద్రబాబు నిరంతరం ముందస్తుగా అప్రమత్తం చేశారని వివరించారు. సీఎం చంద్రబాబు ఆర్టీజీఎస్‌లో కూర్చుని తుఫాన్ పరిస్థితులపై ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ.. అధికారులకి తగిన ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. తుఫాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా సీఎం చంద్రబాబు ముందస్తు చర్యలు తీసుకున్నారని చెప్పుకొచ్చారు. పెద్ద విపత్తు నుంచి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు కాపాడారని ఉద్ఘాటించారు. సీఎం చర్యలతో ప్రజలు అంతా ఊపిరి పీల్చుకుంటున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వం సైతం ఢిల్లీలోనూ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సహకారం అందించారని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడూ చర్యలు తీసుకోవడం ద్వారా తుఫాను విపత్తు నుంచి ఏపీని కాపాడారని నొక్కిచెప్పారు మంత్రి సత్యకుమార్ యాదవ్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 2555 మంది గర్భిణులను ఆస్పత్రులకు తరలించి ప్రసవం కోసం వైద్యం అందించామని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రాంతాల్లో మందుల కొరత లేకుండా వైద్యా, ఆరోగ్యశాఖ చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్లోరినేషన్ చేస్తూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో 671 అంబులెన్సులు, 885.. 104 సంచార వాహనాలను అందుబాటులో ఉంచామని వెల్లడించారు. ప్రజలు వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రజలు కాచి వడబోసిన నీటినే తాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

# రాష్ట్రంలో పాలన పడకేసింది

హైదరాబాద్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు
రాష్ట్రంలో పాలన పడకేసిందని మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందన్న కేటీఆర్ జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని చెప్పారు ప్రభుత్వానికి బుద్ధి చెబితేనే వారిచ్చిన హామీలు అమలవుతాయన్న కేటీఆర్జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో పాలన పడకేసిందని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వం, మంత్రుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని ఆయన ఫైరయ్యారు. రైతులు పండించిన ధాన్యం, పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదని చెప్పారు. అన్నదాతలకు బోనస్, పెట్టుబడి సాయం, విత్తనాలు, ఎరువులు కూడా అందట్లేదని అన్నారు. ఎరువుల కోసం లైన్‌లో నిలబడి రైతు చనిపోయిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.73వేల కోట్లు రైతుబంధు రూపంలో రైతుల అకౌంట్లు వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదైతే.. ఆ రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు అటు.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కూడా రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మొత్తం మీద ఇప్పటి వరకు ఇచ్చినవి ఆరు, ఏడు వేల ఉద్యోగాలు కూడా లేవని ఎద్దేవా చేశారు. దీనిపై మంత్రులు అబద్ధాలు చెబుతున్నారని.. కానీ వారు కూడా ఒకరికి ఒకరు పొంతన లేని నెంబర్లు చెబుతున్నారంటూ సెటైర్లు వేశారు. యువతులకు స్కూటీ, మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పిందంటూ



కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ పేరు చెప్పి.. ఆ డబ్బులు పురుషుల నుంచి లాక్కుంటున్నారని గుర్తుచేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్.. ఆ ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క ఇల్లు కూడా కట్టకపోగా.. వేలాది ఇళ్లను నేలమట్టం చేసిందని ఆయన మండిపడ్డారు. పెద్దల ఇండ్ల జోలికి వెళ్లిన హైడ్రా.. పేదల ఇల్లు కనిపిస్తే కూల్చివేస్తోందంటూ మండిపడ్డారు. మంత్రులు జూబ్లీహిల్స్‌లో గల్లీ లీడర్లలా తిరుగుతూ.. పాలనను పక్కన పెట్టేశారని ఫైరయ్యారు.
మరోవైపు.. మున్నూరు కాపులకు కేసీఆర్ ఎంతో చేశారని గుర్తు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మున్నూరు కాపులకు సముచిత గౌరవం, సముచిత ప్రాధాన్యం ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని ఫైరయ్యారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే ఇది జరుగుతుందని తాము ముందే చెప్పినా.. ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని మండిపడ్డారు. కనీసం.. ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీలనైనా అమలు చేయాలని ఆయన హితవు పలికారు. బీసీలకు ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడెందుకు ఇవ్వట్లేదో చెప్పాలని నిలదీశారు. బీసీలకు ఇచ్చిన హామీలన్నీ




అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు కేటీఆర్.
ఇక.. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబితేనే వారిచ్చిన హామీలు అమలవుతాయని సూచించారు కేటీఆర్. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మవద్దని హితవుపలికారు. రెండేళ్ల కిందట ఇలాంటి హామీలనే నమ్మి ప్రజలు మోసపోయారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ప్రజలకు డబ్బులు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు కేటీఆర్. అయితే.. పైసలు ఇస్తే తీసుకొని.. ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని చెప్పారు. వారిచ్చే రెండు వేలు తీసుకొని.. మిగితా 58వేలు ఎప్పుడిస్తారని ప్రశ్నించాలంటూ ప్రజలకు సూచించారు. మరోవైపు.. దొంగ ఓట్లతో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు కేటీఆర్. ఇప్పటికే కాంగ్రెస్ 12, 13వేల దొంగ ఓట్లు సృష్టించినట్లు తెలుస్తోందని.. ప్రజలు స్వయంగా బూత్‌లకు వెళ్లి ఓటు వేసి.. వాళ్లకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఇది కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలన్న ఆయన.. బీఆర్ఎస్‌ను గెలిపించి.. బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన వివిధ మైనారిటీ సంఘాల నేతలు



మైనారిటీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన నేతలు.
హైదరాబాద్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన మైనారిటీ సంఘాలు బుధవారం హాజరైన మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అజారుద్దీన్, ఫహీం ఖురేషి, ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, వివిధ మైనారిటీ సంఘాల నేతలు.

## శక్తి కేంద్రాల అధ్యక్షుల సమావేశం

జూబ్లీహిల్స్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా బుధవారం ఎర్రగడ్డలోని రాయల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లోజరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని శక్తి కేంద్రాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ ముఖ్య నాయకుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు



## అభ్యర్థులు ఈసీ రూల్స్‌ను ఫాలో అవుతూ ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి:

- ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పక పాటించాలి.
ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్, పోలీస్ పరిశీలకులు ఓం ప్రకాశ్ త్రిపాఠి

హైదరాబాద్, అక్టోబర్ 29, తెలుగు వెలుగు
జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక లో పోటీ చేసే అభ్యర్థులు కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను, నిబంధనలను తప్పక పాటిస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని
ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్, పోలీస్ పరిశీలకులు ఓం ప్రకాశ్ త్రిపాఠి స్పష్టం చేశారు.బుధవారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో ఎన్నికల సాధారణ పరిశీలకులు , పోలీస్ పరిశీలకులు సమావేశం నిర్వహించారు.ఎన్నికల సంఘం నిబంధనలను వివరించారు.ఎన్నికల్లో అభ్యర్థులు ప్రచారానికి చేసే ప్రతి పైసాను ఎన్నికల సంఘంకు తెలుపాలన్నారు. ఖర్చులకు సంబంధించి అభ్యర్థులు పక్కగా డాక్యుమెంటేషన్ చేసుకోవాలన్నారు.
ఖర్చుల వివరాలు నిర్దిష్ట గడువులో ఎన్నికల సంఘానికి సమర్పించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను తప్పక పాటించాలనీ చెప్పారు.ఎన్నికల స్వేచ్ఛాయిత , ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగేలా రాజకీయ పార్టీలు, ప్రతినిధులు , పోటీ చేస్తున్న అభ్యర్థులు సహకారం అందించాలన్నారు.సమావేశంలో రిటర్నింగ్ అధికారి పి సాయిరాం లు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో భారీ రాజకీయ మార్పు:

**మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బోరబండ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మరియు సీనియర్ నేత సయ్యద్ సిరాజ్, 150 మంది మద్దతుదారులు.**



హైదరాబాద్, అక్టోబర్ 29:తెలుగు వెలుగు
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు ముందు జరుగుతున్న రాజకీయ పరిణామాల్లో బోరబండ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మరియు సీనియర్ నేత సయ్యద్ సిరాజ్ తన అనుచరులతో కలిసి 150 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో బుధవారం రోజు అధికారికంగా చేరారు.
తెలంగాణ ప్రభుత్వ పంచాయతీరాజ్ %ఆ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సమక్షంలో ఈ సమావేశం జరిగింది.
ఇటీవలి వారాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఈ భారీ చేరిక కాంగ్రెస్‌కు పెద్ద ఊపునిస్తుంది. సీతక్క సయ్యద్ సిరాజ్ మరియు అతని బృందాన్ని పార్టీలోకి స్వాగతించారు, సమ్మిళిత పాలన మరియు అట్టడుగు స్థాయి అభివృద్ధికి సంబంధించిన కాంగ్రెస్ దార్శనికతకు అనుగుణంగా వారి నిర్ణయాన్ని మెచ్చుకున్నారు.

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ జీసీసీ.. పాలనపై నమ్మకానికి ప్రతీక: భట్టి విక్రమార్క

హైదరాబాద్: నగరంలో అంతర్జాతీయ ఫుడ్ దిగ్గజం మెక్‌డొనాల్డ్స్ జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) ఏర్పాటు అనేది తెలంగాణ ప్రభుత్వ విశ్వాసం, పాలనపై నమ్మకానికి ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.



జీసీసీలకు రాజధానిగా హైదరాబాద్ నిలిచిందన్నారు. 1.56 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్‌ను ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. మెక్‌డొనాల్డ్స్ సంస్థ అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన అతి పెద్ద కార్యాలయం ఇదే.
మాజీ ప్రధాని నెహ్రూ మొదలుకొని పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి మహా నేతలు దూరదృష్టితో చేపట్టిన సంస్కరణల వల్ల హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా ఎదిగిందని భట్టి తెలిపారు. మినార్లు, సరస్సులతో అలరారే చారిత్రక నగరమైన హైదరాబాద్.. డేటా, డిజైన్ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా ఎదిగిందన్నారు.
పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అనువైన వాతావరణం, మౌలిక సదుపాయాల లభ్యత, నైపుణ్యం కలిగిన యువత అందుబాటులో ఉన్నాయని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నగరంలో కేవలం టెక్నాలజీకి సంబంధించిన సంస్థలే కాకుండా.. అన్ని రంగాలకు చెందిన కంపెనీలు తమ కార్యాలయాల ఏర్పాటుకు ముందుకొస్తున్నాయని తెలిపారు. ఆతిథ్య రంగంలో దిగ్గజ సంస్థ 'మారియట్' తన మొదటి జీసీసీని ప్రారంభించేందుకు హైదరాబాద్‌ను ఎంచుకుందన్నారు. 'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనకు తమ ప్రభుత్వం 'మెక్‌డొనాల్డ్స్' వంటి అంతర్జాతీయ సంస్థలతో కలిసి పని చేసేందుకు ప్రాధాన్యమిస్తోందని తెలిపారు.

## తుపాను అనంతరం గ్రామాల్లో పారిశుద్ధ్యంపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష



అమరావతి: తుపాను అనంతరం గ్రామాల్లో చేపట్టాల్సిన పారిశుద్ధ్య కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులతో మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా తుపానును సమర్థంగా ఎదుర్కొన్నామని, తదుపరి చర్యలు అత్యంత కీలకమన్నారు. గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖలు యుద్ధప్రాతిపదికన పని చేయాలని పవన్ సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య, తాగునీటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా సమర్థంగా పరిష్కరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న గ్రామాల్లో సూపర్ క్లోరినేషన్, శానిటేషన్ కార్యక్రమాలను మొదలుపెట్టాలన్నారు. దెబ్బతిన్న రోడ్లను ప్రాధాన్య క్రమంలో మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.
1583 గ్రామాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు అధికారులు.. ఉప ముఖ్యమంత్రికి తెలియచేశారు. శానిటేషన్ సిబ్బందిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకున్నామని చెప్పారు. 38 చోట్ల రోడ్లు తీవ్రంగా దెబ్బ తిన్నాయని, మరో 125 చోట్ల రహదారులకు గుంతలు ఏర్పడ్డాయని వివరించారు. రక్షిత తాగు నీటి పథకాల ట్యాంకులు దగ్గర క్లోరినేషన్ ప్రక్రియ చేస్తున్నామన్నారు. తాగు నీటిని అందించే పథకాలకు, నీటి సరఫరాకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయం చూడాలని పవన్ అధికారులతో చెప్పారు. 21,055 మంది సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి పారిశుద్ధ్య పనులకు ఉపయోగించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాధారణ పరిస్థితి వచ్చే వరకు గ్రామాల్లో నిరంతరం తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## కొన్ని దేశాలపై అతిగా ఆధారపడటం తగ్గించుకోవాలి: పీయూష్ గోయల్




స్థిరమైన సరఫరా వ్యవస్థ, కీలక సాంకేతికతలపై నియంత్రణ, కొన్ని దేశాలపై చీతిగా ఆధీూపడటాన్ని తగ్గించుకోజుదం చ్దా జుఖ్యాజుని కేంద్ర ాణ్బజ్యశ్ఖ జుంవ్తి పీజూొెి గోయల్ పేర్కొన్నారు. 'స్వదేశీ' పిలుపు.. కేవలం భారత్‌లో తయారీ గురించి కాదని, దేశ దీర్ఘకాలిక వృద్ధికి, సార్వభౌమత్వానికి ఇది దోహదపడుతుందన్నారు. దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈమేరకు మాట్లాడారు. భారత టెక్ స్టార్టప్‌లు ప్రపంచవ్యాప్తంగా ఆదరణను పొందుతున్నాయని తెలిపారు."సాంకేతిక పరిజ్ఞానం, ఆయుధాలు, ఇంధన వనరుల విషయంలో విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం దేశాభివృద్ధికి కీలకం. స్వీయ సాంకేతికత, స్థిరమైన సరఫరా వ్యవస్థ వంటివి ఎంత ముఖ్యమో.. ఈ దశాబ్దంలో కొవిడ్ మొదలు అనేక పరిణామాలు చాటిచెప్పాయి. ఈ నేపథ్యంలోనే ప్రపంచానికి బ్యాక్ ఆఫీస్ లేదా సాఫ్ట్‌వేర్ ప్రొవైడర్‌గా నిలవడం నుంచి ప్రపంచ ఆవిష్కరణల ఇంజిన్‌గా మారాలని భారత్ నిర్ణయించింది" అని పీయూష్ గోయల్ వ్యాఖ్యానించారు.
చమురు, సెమీకండక్టర్లు, అరుదైన ఖనిజాల విషయంలో విదేశాలపై భారత్ ఆధారపడుతున్న నేపథ్యంలో కేంద్రమంత్రి గోయల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సెమీకండక్టర్ల ఎగుమతుల్లో తైవాన్ అగ్రగామిగా ఉంది. ప్రపంచ అవసరాల్లో 90 శాతం ఈ దేశమే సరఫరా చేస్తుంది. ఈ రంగంలో విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా 10 సెమీకండక్టర్ ప్రాజెక్టులపై దాదాపు రూ. 1.6 లక్షల కోట్లమేర పెట్టుబడులు పెడుతోంది. అదేవిధంగా 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0'ని కూడా ప్రకటించింది.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమాల సందర్భంగారక్తదానం చేసిన డిజిపి

**డిజిపి కార్యాలయంలో తొలిసారి రక్తదాన శిబిరం నిర్వహణ.**

హైదరాబాద్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమాల సందర్భంగా బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. తొలిసారిగా డిజిపి కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి రక్తదానం చేశారు. శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, ఐజిపి లు ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఎం.రమేష్ లతో సహా 164 మంది పోలీస్ సిబ్బంది తో పాటు ఆదిక సంఖ్యలో పాల్గొన్న మినిస్టీరియల్ సిబ్బంది నుండి రెడ్ క్రాస్ సొసైటీ



నిర్వాహకులు రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా డిజిపి బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ..... రక్తదానం చేయడం వల్ల మనుషులను ప్రాణాపాయం నుండి కాపాడగలుగుతామన్నారు. రక్తదానం చేయడం వల్ల మూడు రకాలుగా మనుషులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఒకరు రక్త దానం చేయడం వల్ల రక్తంతో పాటు, ప్లాస్మా, ప్లేట్లెట్స్ వంటివి మరో ముగ్గురికి ప్రాణదానం చేసే ఆస్కారం ఉందని అభిప్రాయపడ్డారు. బాధితులకు అవసరమైన రక్తాన్ని సేకరించేందుకు అవకాశమున్న ప్రతి ఒక్కరు ముందుకు రావాలని డిజిపి పిలుపునిచ్చారు. గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నానని, దాదాపు 4,500 యూనిట్ల రక్తాన్ని వారు సేకరించారని వెల్లడించారు. ఏటా ప్రతి ఒక్కరు నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని వైద్యులు చెప్తున్నారని, కనీసం ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడగలుగుతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో దాదాపు 8,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారని రక్తం అందుబాటు ఉన్నట్లయితే అందులో కొంతమంది ప్రాణాలైనా కాపాడగలిగే అవకాశం ఉంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఐజిపి (పి%డ%ఎల్) శ్రీ ఎం రమేష్ స్వాగతోపన్యాసం చేస్తూ... రక్తదాన శిబిరం డిజిపి కార్యాలయంలో నిర్వహించడం ఇది తొలిసారి అని పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏఐజీలు రమణ కుమార్, నాగరాజు, డాక్టర్ పిచ్చిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీరాములు, పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపిరెడ్డి తదితరులు రక్తదాన శిబిరం కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం అక్టోబరు 30 2025

# కొండా సురేఖ వరంగల్ కు ఏం ఒరగబెట్టారు

**హైదరాబాద్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో షేక్ పేట డివిజన్ ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ ప్రచారం పై, వరంగల్ లో తాగు నీటి సరఫరా సమస్యల పై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి తెలంగాణ భవన్, హైదరాబాద్ లో బుధవారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల లిస్ట్ కాంగ్రెస్ ను గెలిపించడం కోసం కాదు, BRS విజయం కోసమే అన్నట్టుందని భర్తను కోల్పోయిన ఒక్క ఆడబిడ్డను ఓడించడానికి సీఎం సహా మొత్తం మంత్రివర్గం దండుపాళ్యం బ్యాచ్ లా దిగుతుందని కొండా సురేఖ వరంగల్ కు ఏం ఒరగబెట్టారని జూబ్లిహిల్స్ లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు కనీసం తాగునీరు అందించలేని మీరు షేక్ పేటలో ఏం ఉద్ధరిస్తారు?మీకేమో మినరల్ వాటర్ మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజలేమో మురికినీళ్ళు తీగలా?వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో రోజుకో దుర్వార్త తో వరంగల్ పరువు రాష్ట్ర స్థాయిలో తీస్తున్న ఘనత కొండా సురేఖ దేలికొండా సురేఖ కు బదులు ఆమె కూతురును స్టార్ క్యాంపెయిన్ చేస్తే రేవంత్ రెడ్డి అరాచకాలు పూసగుచ్చినట్టు చెప్పేదిమీరు వరంగల్ కు తెచ్చిన గన్ కల్చర్, రౌడీ రాజ్యం ను జూబ్లిహిల్స్ కు తేవాలని చూస్తున్నారా?ఉమ్మడి రాష్ట్రం నుండి ఇప్పటి వరకు అత్యంత చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే, మంత్రి కుమార్తె డైరెక్ట్ గా తిట్టినా చర్యలు తీసుకోలేని అసమర్థుడు రేవంత్ రెడ్డికాంగ్రెస్ పార్టీ తమ పార్టీ స్టార్ క్యాంపెయిన్ ల లిస్ట్ విడుదల చేసింది. ఈ లిస్ట్ విడుదలైన తర్వాత మాకు స్పష్టంగా అర్థం అయింది. అది కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాదు BRS గెలుపు కోసమని.అలాగే త్వరలో చీఫ్ స్టార్ట్ క్యాంపెయిన్ రేవంత్ రెడ్డి కూడా వస్తాడట. ఆ దెబ్బ తో బీ ఆర్ ఎస్ పార్టీ గెలుపు 100% కన్ఫర్మ్ అయినట్టే. ఎందుకంటే, హైదరాబాద్ లో రేవంత్ రెడ్డి రోడ్లు ఎక్కితే పేద ప్రజలు తరిమేలా ఉన్నరు. హైడ్రా, మూసి ప్రక్షాళన పేరుతో హైదరాబాద్ పేద ప్రజలను గూడు లేని పక్షులను చేసిందని ఇటీవలే ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచిండు. నీళ్ల గోస, కరెంట్ కష్టాలు, ఇంటర్నెట్ అంతరాయం, శాంతి భద్రతల వైఫల్యం అయితే ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదని అన్నారు ఈ లిస్ట్ లో అత్యంత ప్రముఖమైన చీఫ్ క్యాంపెయిన్ మా జిల్లా మంత్రి షేక్ పేటను షేక్ చేయడానికి మా వరంగల్ నుండి విచ్చేసిన మహిళామణి నోరు తెరిస్తే కాంట్రవర్సీ, కాలు బయట పెడిత్ కాంట్రవర్సీ, కమిషన్ లు, కాంట్రాక్ట్ లు తప్ప ప్రజల కష్టాల గుర్తించి పట్టింపు లేని పట్టుదల గల మంత్రి కొండా సురేఖ ఆమె దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కాదు. అధర్మ శాఖ మంత్రిఅని అటవీ శాఖామంత్రి కాదు ఆటవిక శాఖ మంత్రి. ఎందుకంటే, వారి శాఖ పేరుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అయినా చేసేవాణ్ణి అధర్మం పనులే,తెలంగాణ ప్రజలకే ఇలవేల్పు, దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న కోడెలనే కబేళాలకు తరలించిన గొప్ప ధార్మికురాలని ఒక స్త్రీ అయిండి ఒక ఆడపిల్ల సమంత విషయంలో ఎంత ఆటవికంగా మాట్లాడింది లోకమంతా



చూసిందని ఇటీవలే ఇంకో అడుగు ముందుకేసి ఓ సిమెంట్ ఫ్యాక్టరీ యజమానికి కంతకే తుపాకీ పెట్టింది. అందుకే ఆమె అటవీ శాఖ కాదు ఆటవిక శాఖ మంత్రి అని %దీ=నా% ప్రభుత్వం పెట్టుబడిదారులకు రక్షణగా గొడుగు పడితే కాంగ్రెస్ మంత్రులు మాత్రం కమిషన్ల కోసం వ్యాపారస్తుల కంతలకు తుపాకి పెడుతున్నారని మండిపడ్డారు కొండా సురేఖ తనను గెలిపించిన వరంగల్ ప్రజలను గాలికి వదిలేసి జూబ్లిహిల్స్ లో ఎందుకు ఊరేగుతున్నారు? వరంగల్ తూర్పు ప్రజలకు సమాధానం చెప్పాలని విమర్శించారు కూటిలో రాయి తీయలేనమ్మ ఏట్లె రాయి తీస్తా అన్నదట. వరంగల్ లో కనీసం త్రాగడానికి స్వచ్ఛమైన నీళ్లు కూడా లేని పరిస్థితి దాపురించిందని వరంగల్ ప్రాంతం నీళ్ల విషయంలో ప్రపంచానికే ఆదర్శం. చూసినా గొలుసుకట్టు చెరువులు, మంచినీటికి, సాగు నీళ్లకు కొదవ లేని ప్రాంతం. కానీ, కాంగ్రెస్ పాలన వల్ల కొండా సురేఖ నిర్వాకం వల్ల వరంగల్ ప్రజలే మురికి నీళ్ళను తాగాల్సిన దుస్థితి దాపురించిందని అన్నారు గత కొద్ది రోజులుగా తాగునీటి సరఫరా సరిగ్గా లేక పచ్చగా మారిన రంగునీళ్లను వరంగల్ ప్రజలు తాగలేక, వాడుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ, ఆ సమస్యలను గాలికొదిలేసి కొండా సురేఖ గారు జూబ్లిహిల్స్ లో ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని షేక్ పేట ప్రజలారా మీరు కూడా ఆలోచించండి. మీరు కానీ మా కొండా సురేఖ మాటలు విని హస్తం గుర్తుకు ఓటేస్తే గెలిచి అవతల పడ్డ తర్వాత షేక్ పేట కు షేక్ హ్యాండ్ ఇవ్వడం ఖాయం. మీ పని షేర్ మార్కెట్ లో పెట్టిన ఫండ్ లెక్కనే అవ్వడం ఖాయం జాగ్రత్తాఅని .షేక్ పేట ప్రజలకు మేము ఈ వాటర్ బాటిల్ లు ఇంటికి ఒకటి ఇస్తాం. మీ ఇంటికి కొండా సురేఖ గారు రాగానే అమ్మా మాక్కూడా ఇలాంటి నీళ్లు తెస్తామని చెప్పడానికి వచ్చారా!? ముందు మిమ్మల్ని ఎన్నుకున్న వరంగల్ తూర్పు ప్రజలకు తాగే నీళ్లు సక్కగా ఇవ్వమని, మీ నియోజకవర్గం లో ఉన్న %వీ+వీ% ను బాగు చేయండని అన్నారు కేసీఆర్ గారి నాయకత్వంలో వరంగల్ లో ఆకాశాన్ని తాకేలా 24 అంతస్తుల హాస్పిటల్ ను నిర్మించ తలపెడితే 2 ఏళ్లలో 2 అంగుళాలు కూడా ముందుకు సాగడం లేదని అసలు మీరు దృష్టి పెట్టాల్సింది. జూబ్లిహిల్స్, షేక్ పేట కాదు. MGM లో ఇద్దరు పిల్లలకు ఒకే సిలిండర్ పెట్టీ తల్లిదండ్రులు బిక్కుబిక్కు మంటూ తమ పిల్లల ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని అరిగోస పడుతున్నారని చెప్పారు పేద ప్రజల పెద్దాసుపత్రి MGM లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బెడ్ లు సరిపడా లేవు, మందులు లేవు, సిబ్బంది సరిపడా లేరు. అసలు మెయింటెనెన్స్ నిధులు లేవు, ఆకరికి పోస్టుమార్టం గదిలో ఏసీ లు లేక శవాలు సైతం వాసన కొడుతున్నాయి. ఎంజీఎం చుట్టుపక్కల ప్రజలు ఇల్లు ఖాళీ చేసి వేరే చోటకి వెళ్ళిపోయే దుస్థితి దాపురించింది. ఈ సమస్యలపై ముందు దృష్టి సారించండని Powerfull peoples comers from powerful places కానీ, దురదృష్టవశాత్తు powerful place నుండి ఒక Visionless, Violence, very Controversial leadera కొండా సురేఖ వచ్చిందని తెలిపారు మా వరంగల్ ప్రజలు ఎక్కడికి పోయినా మీ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కదా కొండా సురేఖ ఏంటి అలా మాట్లాడుతది. అని నిలదీస్తే ఇజ్జతి పోతుంది.ఒకప్పుడు వరంగల్ అంటే ఢిల్లీ లో కూడా గజ్జుమనేదని పీవీ నరసింహారావు, హయగ్రీవచారి లాంటి నేతలు ప్రతినిత్యం వహించిన గడ్డ ఇది. ఇప్పుడు మాత్రం వరంగల్ కు మీ లాంటి నాయకులు ఎమ్మెల్యేలు, మంత్రులు అవ్వడం వల్ల ఇజ్జతి పోయే కాడికి వచ్చిందని ఆరోపించారు వసూళ్లు, సెటిల్మెంట్ ల మీద ఉన్న శ్రద్ధ వరంగల్ ప్రజల బాగోగుల మీద వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యల పై దృష్టి లేదని మంత్రి కుమార్తె అర్ధరాత్రి సీఎం రేవంత్ రెడ్డి అరాచకాల గురించి పూసగుచ్చినట్టు చెప్పింది. అయినా రేవంత్ రెడ్డి వాళ్ళ మీద చర్యలు తీసుకునే దమ్ము లేదు. కనీసం స్పందించలేని దౌర్భాగ్య స్థితిలో రేవంత్ రెడ్డి ఉన్నాడని విమర్శించారు అసలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా రేవంత్ రెడ్డి అంత చేతకాని ముఖ్యమంత్రిని చూసి ఉండం. ముఖ్యమంత్రి గన్ కల్చర్ తెచ్చిందని ఆరోపించినా ఏం చేయలేని స్థితిలో రేవంత్ రెడ్డి ఉన్నాడని కొండా సురేఖ కుమార్తె స్టార్ క్యాంపెయిన్ అయితే మొకిలలా, మంచిరేవు, మంచిర్యాల, కోకాపేట ఏం జరుగుతుందో అన్ని బయటకి వస్తాయ్.వివిధ ప్రాంతాల సంగమం జూబ్లిహిల్స్ కాబట్టి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలంతా ప్రచారానికి వస్తున్న మంత్రులను నిలదీయాలని పేర్కొన్నారు జూబ్లిహిల్స్ ప్రజలంతా ఈ మంత్రులు మీ ఇల్లదగ్గరికి వచ్చి ఓట్లు అడగటానికి వస్తె మహిళలలైతే మీరు ఇస్తామన్న 2500 ఏవీ అని,విద్యార్థినిలు అయితే స్కూటర్లు ఏవని, నిరుద్యోగ భృతి ఎక్కడని నిలదీయండి. అలాగే వృద్ధులు, వికలాంగులు మీరు పెంచిన పెన్షన్లు ఎక్కడా అని అడగండని మంత్రులు మాకాడికి వచ్చి కాంగ్రెస్ ను గెలిపించాలని ఓట్లు అడుగుతున్నారు. మరి మీకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఇవన్నీ ఇస్తున్నారా? పెళ్ళిళ్ళు అయితే తులం బంగారం ఇస్తున్నారా!? ఈ రెండేళ్లలో మీ నియోజకవర్గాన్ని ఎంత బాగు చేశారు. అని నిలదీయండి. ఒక్క ఆడబిడ్డను ఒడిగొట్టడానికి ఇంతమంది దండుపాళ్యం బ్యాచ్ ప్రభుత్వ యంత్రాంగం మొత్తం జూబ్లిహిల్స్ ను చుట్టూ ముట్టింది. జూబ్లిహిల్స్ ప్రాంతంలో తెలంగాణ నలుమూలల నుండి వచ్చిన ప్రజలు ఉంటారు. కాబట్టి, అందరూ ఇక్కడ మకాం వేసిన మంత్రుల మోహాలు వాడిపోయేలా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలపై నిలదీయాలని తెలిపారు

# ప్రజా పాలన ప్రభుత్వం లో సంక్షేమం అభివృద్ధి కి ప్రజలు పట్టం కడుతున్నారు

**హైదరాబాద్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు**
గాంధీ భవన్ లో కాంగ్రెస్ నేతలు చరణ్ కౌశిక్ యాదవ్ ,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,భాస్కర్ లతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించండని ప్రజా పాలన ప్రభుత్వం లో సంక్షేమం అభివృద్ధి కి ప్రజలు పట్టం కడుతున్నారు.. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలిపారు జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.అని అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉంది.. టిఆర్ఎస్ కేంద్రంలో లేదు రాష్ట్రంలో లేదు.. దానికి ఓటేస్తే ఉపయోగం లేదు... ప్రయాణించే బండి ఎక్కాలి...కానీ మూలకువడ్డ కారు ఎక్కితే మీరు ముందుకు పోలేరని జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికార కాంగ్రెస్ తోనే సాధ్యం అని తెలిపారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇద్దరు వ్యక్తుల మధ్య కాదని ఎన్నిక కాంగ్రెస్ అభివృద్ధికి... టిఆర్ఎస్ అబద్దాలకు మధ్య జరుగుతుందని మీకు అభివృద్ధి కావాలా... అబద్ధాలు కావాలా.... తెలుసుకోవాలని జూబ్లీహిల్స్ లో బండలను కరిగించి పేదలకి ఇండ్ల పట్టాలు, ఇండ్లు కట్టించి ఇచ్చింది కాంగ్రెస్. ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాధి చూపింది కాంగ్రెస్.అని చెప్పారు సన్న బియ్యం తో మీ ఆకలి తీర్చింది కాంగ్రెస్.అని హైదరాబాద్ లో కూడా ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవచ్చని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు ..రాష్ట్ర వ్యాప్తంగా అర్హత ఉన్న అందరికీ నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేశాం..ఇది నిరంతర ప్రక్రియని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 2 లక్షల 40 వేల మందికి పైగా ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందుతున్నాయని 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం..500 కి గ్యాస్ అందిస్తున్నాం.అని మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నాంఅని తెలిపారు 80 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం..ప్రభుత్వం ఎన్నో పథకాలు సంక్షేమం అభివృద్ధి ముందుకు తీసుకుపోతున్నాంఅని అన్నారు %దీతీం% 10 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి చెప్పకుండా ..తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఓటు చోరీ అంశాన్ని లేవనెత్తింది రాహుల్ గాంధీ..ఇక్కడ %ఎతీం,ఎయిజూ% కలిసి డైవర్షన్ పాలిటిక్స్ ఓటు చోరీ పై మాట్లాడుతున్నారని తెలిపారు మా అభ్యర్థి బీసీ బిడ్డ




విద్యావంతుడు నిత్యం ప్రజల్లో ఉండే నవీన్ యాదవ్ ను రౌడీ అంటున్నారు..వాళ్ళు ఎన్ని అన్న అవి మా కు ఆశీర్వాదాలని ఇప్పుడు ఆటో లో ప్రయాణం చేస్తూ రాజకీయ డ్రామాలు చేస్తున్నారని 2012 తరువాత నగరంలో ఒక్క ఆటో కి పర్మిట్ ఇవ్వలేదు.. అప్పుడు బొత్స సత్యనారాయణ గారు ఇచ్చినవి తప్ప మళ్ళీ ఇవ్వలేదని మేము 20 వేల ఎలక్ట్రిక్ ఆటో లకు అనుమతి ఇచ్చాం.. 10 వేల %ఎఅస్త్ర%,10 వేలు %న్గా+% అటో లకు అనుమతి ఇచ్చాం..ఇప్పుడు ఆటో వాళ్లు కొత్తగా కొనుక్కొని ఉపాధి పొందుతున్నారని మా ఎన్నికల హామీ మేరకు ఆటో లకు 12 వేల ఇచ్చే దానిపై చిత్తశుద్ధి ఉంది.. అమలు చేస్తాంమీరు ఆర్థిక విధ్వంసం చేయడం వల్లే ఆర్థిక ఇబ్బందులతో ఆలస్యం అయిందని అన్నారు గతంలో కృష్ణ ఫేజ్ 1,2, 3 మంజీరా ,గోదావరి నీళ్లు తెచ్చాం..10 సంవత్సరాల్లో హైదరాబాద్ ఒక్క నీళ్ల చుక్క అయినా తెచ్చే ప్రయత్నం చేశారా.. మేము గోదావరి ఫేజ్ 2 కింద మరో 10 %వీజ% లు నీళ్ళు తేవడానికి పనులు ప్రారంభించాంభారీ పరిశ్రమలు ,ఔటర్ రింగ్ రోడ్డు,ఎయిర్పోర్ట్ ,కేంద్ర సంస్థలు అన్ని మా ప్రభుత్వాలు తెచ్చాయి.. మీరు ఏ ఒక్క పనైనా చేశారాఅని విమర్శించారు సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం.. మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ లు ,ఆర్టీసీ బస్సులు ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాంహైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెంచేలా కార్యక్రమాలు తీసుకుంటున్నాంఅని తెలిపారు సినీ రంగం ,ఫార్మా సిటీ ,ఐటీ రంగాన్ని మరింత ముందుకు తీసుకుపోతాం..అని %దీతీం% పార్టీ బహిష్కృత నేత కవిత అడుగుతున్న ప్రశ్నలకు జవాబు లు చెప్పి ఓట్లు అడగండని 10 సంవత్సరాల్లో మీ పార్టీ..2 సంవత్సరాల్లో మేము ఏం చేశామో చర్చిద్దాం..చర్చ లేకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారుమూడు నెలలో జూబ్లీహిల్స్ లో సమస్యలు పరిష్కారం చేశాం.. బలహీన వర్గాల అభ్యర్థి నవీన్ యాదవ్ కు భవిషత్ లో కూడా మద్దతుగా ఉంటాం.అని తెలిపారు ప్రతి పుట్టే బిడ్డకు కూడా 2 లక్షల రూపాయలు అప్పు మీరు చేసి పెట్టారని జూబ్లీహిల్స్ అభివృద్ధి ,ప్రజల సంక్షేమం పై మేము మాట్లాడుతున్నాం..10 ఏళ్లలో మీరు చేయని అభివృద్ధి రెండు నెలల్లో మేము చేసి చూపించాం.అని చెప్పారు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న కేంద్ర మంత్రి 10 ఏళ్లలో ఈ నియోజకవర్గానికి ఏం చేశారని రామచంద్రరావు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఆ లేక యూసుఫ్ గూడా డివిజన్ అధ్యక్షుడా..ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ లా వ్యవహరిస్తున్నారని ఈ రెండు పార్టీలు ఈ నియోజకవర్గం పై నిరక్ష్యం చేశారని కిషన్ రెడ్డి 12 ఏళ్లలో, %ఎతీం% 10 ఏళ్లలో జూబ్లీహిల్స్ అభివృద్ధికి ఏం చేశారు..యూసుఫ్ గూడా లో చర్చకు రావాలని డిమాండ్ చేశారు %దీతీం%, బీజేపీ కలిసి పని చేస్తున్నాయికిషన్ రెడ్డి %ఎతీం% విధానాలు చెప్పే బాధ్యత అప్పగించారని నాయకుల్లో అండర్ స్టాండింగ్ ఉందని వారి శాసన సభ్యులు రాజా సింగ్ చెప్తున్నారు సినీ ఇండస్ట్రీ తరుపున హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలని మంచి పాఠశాల ,సినిమా రెట్లు పెంచాల్సి వస్తె 20 శాతం సినిమా కార్మికులకు ఇచ్చే విధంగా ,వారికి మంచి వైద్యం అందేలా గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలంగాణ అక్కా చెల్లలకు ఉచిత బస్సు ప్రయాణం అందదాన్ని %ఎతీం% వ్యతిరేకించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న.. మహిళకు ఉచిత ప్రయాణాన్ని %ఎతీం% వ్యతిరేకించడాన్ని సమస్త మహిళా లోకం ఖండించాలి

మహిళా ఉచిత బస్సు ప్రయాణం లో %ఎతీం% పార్టీ విధానాలకు కవిత ఎందుకు ఖండించడం లేదని విమర్శించారు

11 వ తేది జరిగే ఎన్నికల్లో ఉన్నత విద్య వంతుడు ,నియోజకవర్గాన్ని అభివృధి చేసే నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండని

ప్రభుత్వం మరింతగా ప్రజల్లోకి కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్నాం

అంత వర్షంలో సినీ కార్మికులు సభ నిర్వహించడం అభినందనీయంఅని తెలిపారు

## బహుముఖ విస్తరణతోనే సింగరేణి భవిష్యత్

**ప్రక్రియ పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు**

**విభిన్న రంగాల్లో సింగరేణి సాధిస్తున్న పురోగతి భేష్**

**విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా మాజీ సీఎండీ ఎ.పి.వి.ఎన్.శర్మ**

**24 ఏళ్ల తర్వాత సింగరేణీయులను ఉద్దేశించి మాట్లాడటం ఆనందంగా ఉందని వ్యాఖ్య**

**సింగరేణి గ్లోబల్ ద్వారా అంతర్జాతీయ మైనింగ్ కార్యక్రమాలు: సీఎండీ బలరామ్**

**హైదరాబాద్ అక్టోబరు 29,తెలుగు వెలుగు**
ప్రతి పనిలో/ ప్రక్రియలో పారదర్శకత ఉన్నప్పుడు విజిలెన్స్ అవసరం అంతగా ఉండదని, లోప భూయిష్టంగా వ్యవస్థ ఉన్నప్పుడు అక్రమాలకు, అవినీతికి ఆస్కారం ఉంటుందని సింగరేణి సంస్థ మాజీ సీఎండీ ఏపీ వి ఎన్ శర్మ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎ.పి.వి.ఎన్.శర్మ ప్రసంగిస్తూ సింగరేణి సంస్థలో పనిచేసిన కాలంలో తీసుకువచ్చిన సంస్కరణల గురించి సంక్షిప్తంగా ప్రస్తావించారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. రానున్న కాలంలో బొగ్గుకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం తగ్గిపోతుందని, ఇప్పటికే కొన్ని విదేశాల్లో బొగ్గు తవ్వకాన్ని నిలిపివేశారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు విస్తరించడం హర్షించదగిన విషయమని ఆయన ప్రశంసించారు.

ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ 1998 ప్రాంతంలో మూసివేతకు చేరువగా వెళ్ళిన సింగరేణి సంస్థకు తిరిగి ప్రాణ ప్రతిష్ట చేసిన గొప్ప అధికారి ఎ.పి.వి.ఎన్.శర్మ అని ప్రశంసించారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఒడిశా రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ ను ప్రారంభించిందని, రాజస్థాన్ రాష్ట్రంతో కలిసి సోలార్, థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని, కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి అన్వేషణ జరుపుతోందని, ఈ విధంగా బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి గ్రీన్ ఎనర్జీ సంస్థగాను, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ సంస్థగాను విస్తరించనుందని తెలిపారు.

ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, పలువురు అధికారులు ఏపీవీఎన్ శర్మ సేవలను గుర్తు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనను ఘనంగా సన్మానించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో అధికారులను అప్రమత్తం చేసిన జలమండలి ఎండీ

**అధికారులతో ఎండీ టెలీ కాన్ఫరెన్స్**

**క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఈడీ**




**హైదరాబాద్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు**
నగరంలో కురుస్తున్న భారీ వర్షాలవల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఈఆర్టీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఈ రోజు ఉదయం ఆయన సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ టెలీ కాన్ఫరెన్స్ లో.. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ లు (ఈఆర్టీ), ఎస్పీటి వాహనాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తరచూ సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్హోళ్లు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిలిచే ప్రాంతాలపైన ఈ బృందాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమయంలో కలుషిత నీరు సరఫరా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తాగునీటిలో తగిన మోతాదులో క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటి సరఫరాపై అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని.. ఈ ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు 24 గంటలు క్షేత్ర స్థాయిలో సిబ్బందితో పర్యవేక్షించుకోవాలని సూచించారు.

జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్ శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్హోల్ మూతలను తెరవకూడదని ఆయన సూచించారు. ఇతర వివరాలకు జలమండలి కస్టమేర్ కేర్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు.

క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఈడీ:
భారీ వర్షాల నేపథ్యంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ సైతం నగరంలోని ఓ అండ్ ఏం డివిజన్.6 పరిధిలోని ఎస్.ఆర్.నగర్, వెంకటగిరి, యూసుఫ్గూడ ప్రాంతాలలో సీజీఎం జీఎంలతో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా అయన స్థానికంగా లో -ప్రెషన్ ఫిర్యాదులపై చర్చించి, త్వరగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే మాన్ హొళ్ళ పూడికతీతలో ఉపయోగిస్తున్న ఎయిర్టెక్ మెషిన్ కార్యకలాపాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఏఎంఎస్ భాగంగా చేపట్టే పనుల ప్రగతిని సమీక్షించి, కలుషత నీటి, సీవరేజ్ ఓవర్ఫ్లోలు తదితర పెండింగ్ ఏంసిసీ ఫిర్యాదుల పురోగతిని ఆరాతీశారు.

## భారీ వర్షాల కారణంగా డోర్నకల్ లో గోల్కొండ ఎక్స్ ప్రెస్, మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో కృష్ణ ఎక్స్ప్రెస్,నిలిపివేత.

**ప్రయాణికులకు పోలీసు సిబ్బంది మానవతా సహాయం**

**అభినందించిన రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి**

**హైదరాబాద్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డోర్నకల్ లో గోల్కొండ ఎక్స్ ప్రెస్, మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో కృష్ణ ఎక్స్ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైళ్లలో ఉన్న ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ స్పందించి సంబంధిత పోలీసు అధికారులను సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహబూబాబాద్ టౌన్ సీఐ మహేందర్ రెడ్డి , రూరల్ సీఐ సరవయ్య , డోర్నకల్



సీఐ చంద్రమౌళి మరియు సిబ్బంది, ఎస్ఐలు మరియు కానిస్టేబుళ్లు రైల్వే స్టేషన్ కు చేరుకొని రైలులోని ప్రయాణికులకు వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు, పులిహోర పొట్లాలు అందజేశారు. రైలు ఆలస్యం అయినప్పటికీ, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా పోలీసు సిబ్బంది సకాలంలో సహాయం అందించి మానవతా దృక్పథంతో సాయం చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... మహబూబాబాద్ పోలీస్ ఎప్పుడూ ప్రజలతో ఉంటారని, అత్యవసర పరిస్థితుల్లో ఎక్కడైనా సహాయం అవసరమైతే ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు.ప్రజలకు సేవ చేయడం పోలీసుల ప్రధాన ధ్యేయమని, వర్షం వంటి విపత్తు సమయంలో ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు.మానవతా దృక్పథంతో స్పందించి భారీ వర్షాల్లో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులకు సహాయం చేస్తున్న మహబూబాబాద్ జిల్లా పోలీసులను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అభినందించారు. ఆపదలో ఆదుకున్న పోలీస్ సిబ్బంది కృషిని ప్రశంసించారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం అక్టోబరు 30 2025

# పాలనపై నమ్మకం, ప్రతిభ పై విశ్వాసానికి ప్రతీక మ్యాక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

**నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ ల దూర దృష్టితో హైదరాబాద్ కుబలం**

**జిసిసిల రాజధానిగా హైదరాబాద్**

**మ్యాక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్, హైదరాబాద్ ప్రారంభోత్సవ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

హైదరాబాద్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు

తెలంగాణ ప్రతిభ పై విశ్వాసం పరిపాలనపై నమ్మకానికి మ్యాక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ ఒక ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి టీ హబ్ సమీపంలో మ్యాక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ ను ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. తెలంగాణ అద్భుత ప్రతిభకు మ్యాక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ కోసం హైదరాబాదును కేంద్రంగా ఎంచుకోవడం ఒక నిదర్శనం అన్నారు. %+ఎ౨% లకు రాజధానిగా హైదరాబాద్ నిలిచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. మాజీ ప్రధాని నెహ్రూ మొదలుకొని ఆ తర్వాత పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి మహా నేతలు దూరదృష్టితో చేపట్టిన చర్యల మూలంగా హైదరాబాద్ కు మరింత బలం చేకూరిందని డిప్యూటీ సీఎం వివరించారు.మ్యాక్‌డొనాల్డ్స్ గ్లోబల్ నాయకత్వ బృందాన్ని మరియు సిబ్బందిని హైదరాబాద్‌కు స్వాగతించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది, ఇది ఇప్పుడు మీ ప్రపంచ ప్రతిభకు కొత్త నిలయం అని కంపెనీ ప్రతినిధులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం అన్నారు. 1940లలో మ్యాక్‌డొనాల్డ్స్ ప్రారంభమైనప్పుడు, అది కేవలం ఆహారం గురించి మాత్రమే కాదు అది పరిమాణం, సామర్థ్యం, మరియు అనుసంధానమైన ప్రపంచం అనే భావనకు ప్రతీకగా నిలిచింది అన్నారు.దశాబ్దాల క్రమంలో ఆ బంగారు చిహ్నాలు ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజూ కోట్లాది మందికి సేవలు అందించే విధంగా ఆవిష్కరణ మరియు నిర్వహణ కలయికకు చిహ్నమయ్యాయి అరే డిప్యూటీ సీఎం వివరించారు.మార్క్ నాప్లర్ రాసిన "Boom, Like That" పాటలో ౦ మ్యాక్‌డొనాల్డ్స్ వ్యవస్థాపకుడు రే క్రాక్ కథకు ప్రేరణగా చెప్పినట్లుగా, మ్యాక్‌డొనాల్డ్స్ కథ అనేది ధైర్యవంతమైన ఆలోచనలు ఒకేసారి ఒక పల్లెలో ప్రపంచమంతా వ్యాపించిన గాథ అన్నారు.ఒక రకంగా చెప్పాలంటే, హైదరాబాద్ కూడా అలాంటి ప్రయాణమే చేసింది అన్నారు. మినార్లు, సరస్సులతో ఉన్న చారిత్రక నగరం నుండి, డేటా, డిజైన్, నిర్ణయాల గ్లోబల్ హబ్‌గా ఎదిగింది అన్నారు. స్పష్టమైన లక్ష్యం ఉంటే, కేవలం ఒక నగరానికో, దేశానికో కాదు, ప్రపంచానికి సేవ చేయవచ్చు అని హైదరాబాదు నగరం మరియు మాక్ డోనాల్డ్ రెండు నిరూపించాయి అన్నారు.భారతదేశ అభివృద్ధి క్రమాన్ని పరిశీలిస్తే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దూరదృష్టిని మరవలేము అన్నారు.ఆయన ఆధునిక భారతదేశానికి పునాదులు వేశారు, వారి దూరదృష్టి పెట్టుబడి వల్లే హైదరాబాద్‌కు స్థిరమైన బలం వచ్చింది చేకూరింది అన్నారు. %జజవీది%, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, %దీఎజూ, జుజ×ూ%, మరియు ఇతర పబ్లిక్ సెక్టర్ సంస్థలు అన్నీ కూడా నెహ్రూ స్ఫూర్తి నుండి పుట్టినవే అని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.వారి తర్వాత ప్రధానిగా పనిచేసి పీవీ నరసింహారావు, వారి క్యాబినెట్లో డాక్టర్ మన్మోహన్ సింగ్, ఆర్థిక మంత్రిగా నెహ్రూ దూరదృష్టిని మరింత బలంగా తీసుకెళ్లారు అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంతో ఆత్మవిశ్వాసంగా, జాగ్రత్తగా, కరుణతో అనుసంధానించారు అని వివరించారు. ఆర్థిక సంస్కరణ అంటే కేవలం మార్కెట్ గురించి కాదు, గౌరవంతో కూడిన అవకాశాలను సృష్టించడం అని తెలిపారు.ఆలోచనలో భాగంగానే సమానత్వంతో కూడిన వృద్ధి, సమిష్టి అభివృద్ధి అనే అంశాలు ఈరోజు తెలంగాణ ప్రభుత్వానికి మార్గదర్శక సూత్రాలు అని డిప్యూటీ సీఎం తెలిపారు.మ్యాక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్ ఈ నూతన కేంద్రం కూడా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మిస్తున్న కొత్త పరిణామంలో కీలక అధ్యాయం అని అభివర్ణించారు.గత రెండు దశాబ్దాల్లో హైదరాబాద్ ఇటువంటి సెంటర్లకు రాజధానిగా మారింది, వందలాది గ్లోబల్ కెపబిలిటీ హబ్‌లు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి అని వివరించారు.ఇవి అన్నీ మన ప్రతిభపై విశ్వాసం, మన పాలనపై నమ్మకం, మరియు మన భవిష్యత్తుపై ఆశకు ప్రతీకలు అన్నారు.. ఇవి కేవలం బ్యాక్ ఆఫీసులు కావు, ఇవి ప్రపంచ ఆవిష్కరణకు నాడులు అన్నారు. హైదరాబాదులోని జీసీసీ సెంటర్లు చికాగోను చార్మినార్‌తో, బోస్టన్‌ను బంజారాహిల్స్‌తో, లండన్‌ను లింగంపల్లితో కలుపుతున్నాయి, హైదరాబాద్‌ను ప్రపంచ కమాండ్ సెంటర్‌గా మార్చుతున్నాయి, అక్కడ మార్కెట్లను, అనుభవాలను తీర్చిదిద్దే నిర్ణయాలు తీసుకోబడుతున్నాయి అన్నారు.మ్యాక్‌డొనాల్డ్స్ ఇక నుంచీ ఒక వ్యాపార సంస్థకన్నా ఎక్కువ.అది ఆశ, మానవ అనుభూతి, మరియు ఒకే భోజనంపై కలిసే మనుషుల బంధానికి ప్రతీక అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు.ఈ కొత్త గ్లోబల్ ఆఫీస్ ద్వారా ఆ స్ఫూర్తి కొత్త రూపంలో వెలుగులోకి వస్తోంది, హైదరాబాద్ ఇంజినీర్లు, విశ్లేషకులు, ఆవిష్కర్తల చేతుల్లో రూపుదిద్దుకుంటోంది.మ్యాక్‌డొనాల్డ్స్ తన సప్లై చైన్స్, సస్టైనబిలిటీ, డిజిటల్ అనుభవాలను పునర్నిర్మించినట్లే, హైదరాబాద్ కూడా టెక్నాలజీ మరియు మానవతా విలువలు కలిసిన నగరంగా మళ్లీ తనను పునర్నిర్వచిస్తోంది అన్నారు.మ్యాక్‌డొనాల్డ్స్ తెలంగాణ యువత కోసం నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలపై భాగస్వామి కాబోతుందన్న కాబోతుంది అన్న విషయం తెలంగాణ ప్రజానీకానికి ఆనందంగా ఉంది అన్నారు.ఈ భాగస్వామ్యం గ్లోబల్ సామర్థ్యాన్ని స్థానిక అవకాశంగా మార్చుతుంది.అలాగే పిల్లలు మరియు కుటుంబాల సేవలో ఉన్న రొనాల్డ్ మ్యాక్‌డొనాల్డ్ హౌస్ చారిటీస్ వంటి దాతృత్వ కార్యక్రమాలను కూడా అభినందిస్తున్నాను అన్నారు. దాతృత్వ కార్యక్రమాలు ఆలోచన తెలంగాణ ప్రభుత్వ తత్వశాస్త్రాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. అభివృద్ధికి మానవీయ కోణం ఉండాలి అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కొత్త మ్యాక్‌డొనాల్డ్స్ సెంటర్ కేవలం హైదరాబాద్ ఆకాశహర్మ్యాలలో మరో భవనం కాదు.ఇది భారత విశ్వాసానికి, తెలంగాణ ప్రతిభకు, గ్లోబల్ సంస్థలు, స్థానిక ప్రతిభ కలయికతో సృష్టించగల అద్భుతానికి ప్రతీక అని వివరించారు.హైదరాబాద్ మీ ఆఫీస్ మాత్రమే కాదు, మీ భాగస్వామి కూడా అని కంపెనీ ప్రతినిధులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం అన్నారు.మనమందరం కలిసి, ప్రపంచంలోని ఉత్తమ ఆలోచనలకు భారతదేశంలోని అత్యంత చురుకైన హైదరాబాదులో అవకాశం కల్పిద్దాం అని డిప్యూటీ సీఎం అన్నారు. కార్యక్రమంలో డోనాల్డ్ కంపెనీ ప్రతినిధులుమిస్ స్కై ఆండర్సన్, దేశాంత్ కైలా, మ్యాటిజ్ బ్యాక్స్,స్పీరో డ్రూలియాస్,శదాన్ దాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# 35 గంజాయి పాకెట్ల పట్టివేత..

**ముగ్గురిపై కేసు నమోదు ఇద్దరి అరెస్ట్.**

హైదరాబాద్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు



కౌకూర్ ప్రాంతంలో గంజాయి పాకెట్లను అమ్మకాలు జరుపుతున్న ఇద్దరిని ఎస్టిఎఫ్ బి టీం పట్టుకున్నారు. బీదర్ నుంచి తీసుకొచ్చిన 35 గంజాయి పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అమ్మకాలు జరుపుతున్న రవితేజ సతీష్ గౌడ్ లను అరెస్ట్ చేశారు.
గంజాయి సప్లయర్ ప్రవీణ్ పరారీ లో ఉన్నట్లు ఎస్టిఎఫ్ బి టీం ఎస్సై బాలరాజు తెలిపారు.
నిందితులను గంజాయి పాకెట్లను మల్కాజిగిరి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.

## అంతర్జాతీయ ఫాస్ట్ ఫుడ్ దిగ్గజం 'మెక్ డొనాల్డ్స్'

## 1.56 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన 'గ్లోబల్ ఆఫీస్'

**ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు



అమెరికాకు వెలుపల అతి పెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన "మెక్ డొనాల్డ్స్" గ్లోబల్ లీడర్షిప్ కి ధన్యవాదాలని పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ లో ఉన్న అనువైన ఎకో సిస్టం,ఇన్ఫ్రాస్ట్రక్చర్, టాలెంట్ పూల్, పటిష్ఠమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వంపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి గొప్ప నిదర్శనం. మా ప్రభుత్వ పనితీరుకు సజీవ సాక్ష్యం.
'మెక్ డొనాల్డ్స్' అంటే గ్లోబలైజేషన్ కు నిలువెత్తు నిదర్శనం. ముందు చూపుతో 1991లో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావు అమలు చేసిన ఎల్పీజీ సంస్కరణల వల్ల "మెక్ డొనాల్డ్స్" లాంటి ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు మన దేశంలోకి అడుగు పెట్టాయి. ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించి మన ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యమయ్యాయని తెలిపారు
హైదరాబాద్ "గ్లోబల్ జీసీసీ" హబ్ యావత్తు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడ కేవలం టెక్నాలజీకి మాత్రమే సంబంధించిన జీసీసీలు ఏర్పాటు కావడం లేదని
అన్ని రంగాలకు చెందిన జీసీసీలను హైదరాబాద్ లో ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థలు "తెలంగాణ"వైపు చూస్తున్నాయని
హాస్పిటాలిటీ రంగ దిగ్గజ సంస్థ "మారియట్" తన మొదటి జీసీసీని ప్రారంభించేందుకు హైదరాబాద్ ను ఎంచుకుంది.
"రైజింగ్ తెలంగాణ" లక్ష్య సాధనకు మా ప్రభుత్వం 'మెక్ డొనాల్డ్స్' లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో కలిసి పని చేసేందుకు ప్రాధాన్యమిస్తోందని తెలిపారు

# సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు

**ప్రెస్ మీట్ ఏ తెలంగాణ భవన్ ..**

**....మాజీమంత్రి ,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ...**

హైదరాబాద్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు



సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్ ఉల్లంఘించి సినీ కార్మికులకు హామీలు ఇచ్చారని ఎన్నికల సంఘం సుమోటోగా తీసుకొని ముఖ్యమంత్రిపై కేసు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు ప్రజలకు సినిమా చూపే వారికే సీఎం అబద్ధాలు చెప్పి వారికే సినిమా చూపారని నిన్నటి సీఎం సభకు బలవంతంగా మెడపై కత్తి పెట్టి తీసుకెళ్లారుఅల్లు అర్జున్ లాగా తనను ఎక్కడ అరెస్ట్ చేస్తారేమోనన్న భయంతోనే సీఎం సభకు వెళ్లారని తెలిపారు ముఖ్యమంత్రి సభ అట్టర్ ఫ్లాఫ్ఈసీకి బీఆర్ఎస్ తరఫున ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేస్తాంహాలీవుడ్ ను తీసుకురావడం కాదు... ఉన్న సినిమా రంగాన్ని కాపాడితే చాలని విమర్శించారు ఈసీ వెంటనే కేంద్ర పరిశీలకులను నియమించడంతో పాటు కేంద్ర బలగాలను మోహరించాలని బీజేపీ నేతలు ఎందుకు నోరు మెదపడం లేదు?రెండేళ్లుగా సినిమా రంగం వారిని భయభ్రాంతులకు గురి చేసిన రేవంత్ రెడ్డికి కొత్తగా ప్రేమ పుట్టుకొచ్చిందని సినీరంగం వారు ఓట్లన్నీ బీఆర్ఎస్ కే వేస్తామని చెప్తున్నారు...మాజీఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ...జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలు అంతా ఇంతా కాదని కాంగ్రెస్ పార్టీలో నిస్పృహ వచ్చిందని బీఆర్ఎస్ నేతలను కాదు సొంత పార్టీ నేతలపై కాంగ్రెస్ అభ్యర్థి అనుచరులు దాడులకు పాల్పడే పరిస్థితి వచ్చిందని చెప్పారు సీఎం సభ మొదలు కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందిఏం చేయాలో అర్థం కాక బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాగంటి సునీత అనుమతి తీసుకొని ప్రచారం చేస్తుంటే కూడా కాంగ్రెస్ నేతలు ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు పోలీసులు అక్కడ రౌడీల సైగలకే విలువ ఇస్తున్నారు... కానీ, సీవిజిల్ బృందాన్ని కూడా పట్టించుకోవడం లేదని నాపై కేసు పెట్టిన పోలీసు అధికారులు... సీ విజిల్ యాప్ ద్వారా మేం చేసిన ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకొన్నారని పేర్కొన్నారు క్షేత్రస్థాయిలో ఇంటింటికి పోలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని సొంత పార్టీ మహిళా కాంగ్రెస్ భర్తపై కూడా నవీన్ యాదవ్ అనుచరులు దాడికి పాల్పడ్డారని కాంగ్రెస్ అభ్యర్థి మాటలపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు బీఆర్ఎస్ నేతలు వెనక్కి పోరు అని నవీన్ యాదవ్ అంటుంటే... ఎన్నికల కమిషన్ ఏం చేస్తోంది? ఇపుడే ఇలా ఉంటే... రేపు గెలిస్తే ఎలా ఉంటుందో జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచించుకోవాలని తెలిపారు ....ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి.....ముఖ్యమంత్రి సభ అట్టర్ ఫ్లాఫ్ అయిందని ఓటు వేయాలని బెదిరించి సభకు తీసుకొస్తున్నారని సినీరంగ కార్మికులు చెప్తున్నారని రౌడీలు, గుండాలకు ఓటు వేయబోమని చెప్తున్నారని జూబ్లీహిల్స్ లో గుండా పోలీస్ నడుస్తోందని తెలిపారు నియోజకవర్గంలోని బస్తీల్లో రాత్రి పూట ఓటర్లు, కాలనీ సంఘాల నేతలు, అపార్ట్ మెంట్ వాసులను బెదిరిస్తున్నారని మైనార్టీలపై దాడులకు పాల్పడుతున్నారు, పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారుమాగంటి గోపినాథ్ కూతురిపై కూడా అక్రమ కేసులు పెట్టడంతో పాటు గుండాలు ఫోన్ చేసి బెదిరిస్తున్నారని విమర్శిస్తున్నారు ఎన్నికల కమిషన్ ఏం చేస్తోంది?దీపావళి రోజు టపాసులు కాలిస్తే పిల్లలపై కేసులు నమోదు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారుపొరపాటున ఇటువంటి రౌడీ షీటర్లు గెలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచించుకోవాలని కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి కాకపోతే ఈసీ ప్రత్యేక పరిశీలకులను ఎందుకు నియమించడం లేదు?జూబ్లీహిల్స్ లో పోలీసులు ఈసీ చెప్పినట్లు వినడం లేదు... నవీన్ యాదవ్ చెప్పినట్లు వింటున్నారని ప్రజలు బెదిరింపులకు భయపడవద్దని తెలిపారు ....ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ....సినిమా రంగం వారికి కూడా సీఎం రంగుల కల చూపారని పేర్కొన్నారు ఎన్ని చేసినా ముఖ్యమంత్రిని ఎవరూ నమ్మరని సినిమా రంగాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారుప్రజలు బీఆర్ఎస్ కు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి – అల్లు అర్జున్ ను జైల్లో పెట్టినందుకు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలా?నాగార్జున కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినందుకు ఓట్లు వేయాలా?సమంతను నీచాతి నీచంగా మాట్లాడినందుకు ఓట్లు వేయాలా?సినిమా రంగాన్ని రేవంత్ రెడ్డి ఎలా ఇబ్బంది పెట్టారో అందరూ ఆలోచించుకోవాలిముఖ్యమంత్రి సభకు 500 మంది కూడా హాజరు కాలేదని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ప్రజలు పూర్తి నిస్పృహల్లో ఉన్నారుఎమ్మెల్యేలు, నేతలనే బెదిరించేలా మాట్లాడుతున్నారంటే సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలని కుర్చీ కింద బాంబు తెచ్చి పెట్టుకున్నట్లే అవుతుందని విమర్శించారు ఈ ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ,మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు

# మాకు వర్షం అడ్డంకి కాదు

**ప్రజల ఆశీర్వాదమే మా బలం..**

హైదరాబాద్, జూబ్లీహిల్స్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు



ఎడతెరిపి లేని వర్షం కూడా అడ్డు కాలేదు.. ౦ ప్రజల మనసు గెలుచుకున్న నవీన్ యాదవ్బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ, ఇమామ్‌గూడ.. అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ఈరోజు కుండపోత వర్షం కురుస్తున్నా, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల మధ్యకు వెళ్లారు..
గొడుగు లేకుండా వర్షంలో తడుస్తూ ప్రతి ఇంటి వద్దకు చేరి ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి, వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలు తెలుసుకున్నారు.. నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపైన ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రజలందరూ తోడ్పడాలని వారు అన్నారు..
ఈ కార్యక్రమంలో సోమాజిగూడ డివిజన్ ఇన్చార్జి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్ రియాజ్ జయరాం గౌంటి సాయి యాదవ్ . స్థానిక నాయకులు.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. మహిళలు.. కార్యకర్తలు.. తదితరులు..పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి మద్దతుతోనే నవీన్ యాదవ్ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

**ప్రెస్ మీట్ ఏ తెలంగాణ భవన్**

**...మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ....**

హైదరాబాద్ అక్టోబర్ 29 తెలుగు వెలుగు



జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను బెదిరిస్తున్నారు..సీఎం రేవంత్ రెడ్డి మద్దతుతోనే నవీన్ యాదవ్ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు రేవంత్ రెడ్డి భాషను నవీన్ యాదవ్ మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ హయాంలో అనేక ఉప ఎన్నికలు జరిగాయని కాంగ్రెస్ నేతలను బెదిరించే విధంగా ఎక్కడా బిఆర్ఎస్ అభ్యర్థులు మాట్లాడలేదని తెలిపారు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పగతో,కక్షతో కూడిన వ్యాఖ్యలు దేనికి సంకేతంఅని హైదరాబాద్ నగరంలో పట్టపగలు దొంగతనాలు,దాడులు జరుగుతున్నాయని హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక హైదరాబాద్ మాఫియా డెన్ లాగా తయారు అయిందిరాష్ట్రంలో గన్ కల్చర్ పెరిగిందని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు ఉన్నారుకాంగ్రెస్ అభ్యర్థి ప్రవర్తనను ప్రజలు గమనించాలని రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత హైదరాబాద్ నగరంతిరోగమనంలో ఉందని హైదరాబాద్ నగరంలో కేటిఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందికాబట్టి 2018,2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపించారని అన్నారు నిరుద్యోగులపై లాఠీచార్జిలు చేశారని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంత్రులు,ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్లు దిగారని భర్తను కోల్పోయిన ఆడబిడ్డ పైన కౌరవ ముఠాలాగా దిగిందని మండిపడ్డారు మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకుంటే మంత్రులు అవహేళన చేస్తూ మాట్లాడారని విమర్శించారు మాగంటి సునీత ఇద్దరు కూతుళ్ళపై కేసులు పెడుతున్నారు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తూ హామీలు ఇస్తున్నారని ఆరోపించారుతెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యంలో బందీ అయిందిరాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలిసీఎం సోదరుల అవినీతి గురించి మంత్రి కుమార్తె మాట్లాడారని మంత్రుల మధ్య వాటాల కోసం కొట్లాటలు జరుగుతున్నాయని తెలంగాణకు గన్ కల్చర్ వద్దుపెట్టుబడుల కల్చర్ కావాలని కాంగ్రెస్ పార్టీ నేతల కోడ్ ఉల్లంఘనపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాముకొంతమంది పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని విమర్శించారు ....ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు....జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పాస్టర్ ఇంటిపై పోలీసులు దాడి చేశారని విమర్శించారు పాస్టర్ ను పోలీసులు వేదించారుబిఆర్ఎస్ బూత్ కమిటీ కన్వీనర్ ను బెదిరించారని ఆరోపించారు కాంగ్రెస్ గూండాలు వచ్చి కార్లో తీసుకువెళ్లి కండువా కప్పారని దౌర్జన్యం ఎందుకు,బరితెగింపు ఎందుకుమంత్రి ఇంటికి పోలీసులు వెళ్తేవారి కుమార్తె సీఎం అనుచరుడుగన్ తో బెదిరింపులకు పాల్పడ్డారని చెప్పారుమంత్రుల మధ్య సమ్మక్క,సారక్క జాతర టెండర్ల విషయంలో గొడవలు జరుగుతున్నాయని జిల్లాల్లో మంత్రుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని తెలిపారు బిఆర్ఎస్ పార్టీలో పని చేస్తున్న వారిని ఇంటికి వెళ్లి బెదిరిస్తున్నారుమీ ఇంటిని హైడ్రా వచ్చి కూలుస్తుంది అని అంటున్నారని జూబ్లీహిల్స్ అంటే పేదవాళ్ళు ఉండే నియోజకవర్గంమఫ్టీలో ఉన్న పోలీసులు ప్రచారం చేయకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అరాచకాలనుఎదుర్కొంటామని చెప్పారు కేసు సీఎంపై పెట్టాలివిద్యార్థి నాయకుడి నుంచి మంత్రిగా ఎదిగిన పొన్నం ప్రభాకర్‌రౌడీ రాజకీయాలను సమర్థిస్తారాఏన్నో కాంగ్రెస్ ప్రభుత్వాలు చూశాం .ఈ సారే క్యాబినెట్ లో మొదటిసారి ముస్లిం మైనారిటీ లేరని కాంగ్రెస్ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ ల్లో ముస్లిం,మైనారిటీ ఎవరూ లేరుటెక్నికల్ గా ఎమ్మెల్సీ కాని అజహారుద్దీన్ ను మంత్రిగా చేయడం అంటే మరోసారి ముస్లింలను మోసం చేయడమే అని ఆరోపించారు ...మాజీ ఎమ్మెల్యే నోముల భగత్....నాగార్జున సాగర్ ఉప ఎన్నికల్లో అన్ని పార్టీలు ప్రచారం చేశాయని చెప్పారు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ లో అసహనం పెరిగిందిజూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బెదిరింపు ధోరణికి పాల్పడుతున్నారని విమర్శించారు
బిఆర్ఎస్ నేతలను బెదిరిస్తే ఎవరూ భయపడరని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారువచ్చే మూడు ఏళ్ళు జూబ్లీహిల్స్ లో ప్రజలకు అండగా ఉంటాముజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయంఅని తెలిపారు


తెలుగు-వెలుగు

గురువారం అక్టోబరు 30 2025

# నేర పరిశోధనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- పట్టణంలో ఆటోమేటిక్ "క్లిక్" సిసి కెమెరాలు
- ఐదు ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు
-సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి







**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

నేర పరిశోధనలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. బుధవారం వేములవాడ పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేస్తూ,వాహనాలను ఆటోమేటిక్‌గా గుర్తించే ఆధునిక సీసీ కెమెరాలను వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలు,ర్యాష్ డ్రైవింగ్ చేసే వాహనాలు,వేములవాడ పట్టణానికి వచ్చే అనుమానాస్పద వాహనాలను గుర్తించేందుకు పట్టణంలో 5 కీలక ప్రాంతాల్లో ఆటోమేటిక్ సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణ పరిధిలోని కోరుట్ల రోడ్, సాయిరక్షా చౌరస్తా, ఒల్డ్ బిడ్జి, తిప్పపూర్ బస్టాండ్, కరీంనగర్ నుండి వచ్చే రహదారి, సిరిసిల్ల నుండి వచ్చే రహదారుల్లో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్పిఆర్) సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈకెమెరాల ద్వారా పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాల, ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాల నంబర్ ప్లేట్స్ ఆటోమేటిక్‌గా స్కాన్ చేసి సంబంధిత వాహనాల యజమానులకు ఈ-చాలాన్ జారీ చేయబడుతుందని తెలిపారు. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించడం,చోరీ వాహనాలను గుర్తించడం, అనుమానిత వాహనాలు గుర్తించడం, నేర పరిశోధనలో వేగం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. పట్టణ ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం,స్పీడ్ పరిమితులలో డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఆటోమేటిక్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన వేములవాడ పట్టణానికి చెందిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ పట్టణానికి చెందిన ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ,రూరల్ సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్.ఐ లు రామ్మోహన్, ఎల్లా గౌడ్,రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం, పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూనిటీ మార్చ్ ర్యాలీని విజయవంతం చేద్దాం.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 29**



ఈనెల అక్టోబర్ 31న మాజీ ఉప ప్రధాని, ఉక్కుమనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 4:00 గంటలకు తెలంగాణచౌక్ నుండి టవర్ సర్కిల్ వరకు నిర్వహించే యూనిటీ మార్చ్ ను విజయవంతం చేయడానికి పశ్చిమ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి కన్వీనర్ అధ్యక్షతన బూత్ ఆ పై స్థాయి నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనిటీ మార్చ్ జిల్లా ఇన్చార్జి గుజ్జ శ్రీనివాస్ మాట్లాడుతూ 31న నిర్వహించే సర్దార్ వల్లభాయ్ పటేల్ యూనిటీ మార్చుకు పశ్చిమ జోన్ నుండి ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు కోమాల ఆంజనేయులు బేతి మహేందర్ రెడ్డి ,ఏ నం ప్రకాష్, బండ రమణారెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, బండారి శ్రీనివాస్, రాగి సత్యనారాయణ, ఈ రెడ్డి తిరుమలరెడ్డి, రాయదుర్గం సోమశేఖర్, ఓదెల చందర్, అనుమాల సంపత్ పాల్గొన్నారు

# పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం - సీపీ గౌష్ ఆలం.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 29**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, బుధవారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోగల అస్త్ర కన్వెన్షన్ హాలు నందు రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు. నగరంలోని ఈ కార్యక్రమంలో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21 ఇండో - చైనా సరిహద్దుల్లో (లధక్ ) లో జరిగిన సంఘటనలో 10 మంది జవానులు మృతి చెందినందున ప్రతీ సంవత్సరం అక్టోబర్ నెల 21 వ తేదీన పోలీసు అమరవీరుల దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. అక్టోబర్ 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణార్ధం వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రజలను భగస్వామ్యులను చేస్తూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దీని ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ విధులను







నిర్వహించే విధానాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు పోలీసు అమరవీరులను స్మరిస్తామన్నారు. ఇందులో భాగంగా మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. రక్తదానం వలన అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడుతుందన్నారు. తలసీమియా బాధితులకు ఎంతో అవసరమన్నారు. సామజిక బాధ్యతతో అందరూ రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా 160 యూనిట్లను సేకరించామని , సేకరించిన రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్ కు అందజేశామని పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో , కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి లతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి లతో పాటు వివిధ పలు సంస్థల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో కలెక్టర్ ముట్టడి. బయలుదేరిన విద్యార్థిని విద్యార్థులు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 29**







కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం నుండి వంద మంది విద్యార్థులు హలో విద్యార్థి చలో కలెక్టరేట్ విద్యార్థులు ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని జిల్లా వ్యాప్తంగా 800 మంది విద్యార్థులతో కలెక్టరేట్ ముట్టడి చేయడం జరిగినది ముట్టడిలో భాగంగా పోలీసులకు విద్యార్థి నాయకులకు విద్యార్థులతో తోపులాట జరిగినది కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వెంటనే విడుదల చేయాలని చెప్పేసి విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం జరిగినది సిటీ పోలీస్ స్టేషన్ ట్రైనింగ్ సెంటర్ కి తరలించడం జరిగినది మీరు ఎన్ని అక్రమ అరెస్టులు కేసులు చేసిన విద్యార్థులకు ఇచ్చిన హామీలు మరియు ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి లేనియెడల మరో ధర్నాలు రాస్తారోకోలు చేయడనికైనా సిద్ధం హెచ్చరించడం జరిగినది మరియు :ఈ కార్యక్రమంలో జమ్మికుంట బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆవుల తిరుపతి జవాజీ అనిల్ వొల్లాల శ్రీకాంత్ నల్లగాష హరీష్ యాదవ్,చింతల కౌశిక్, వెనిశెట్టి నాగరాజు నరిండ్ల శివ భాస్కర్ విద్యార్థిని విద్యార్థులు జరిగినది

# నిజాంపేట మండల పరిధిలోని మద్యం సేవించి వాహనాలు నడపరాదు





- మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేస్తాం
- నిజాంపేట ఎస్సై రాజేష్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 29**

మెదక్ జిల్లానిజాంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపితే కేసులు నమోదు చేయడమే కాకుండా వారి యొక్క వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని నిజాంపేట ఎస్సై రాజేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడిపి వారి ప్రాణాలకి కాకుండా ఇతరుల ప్రాణాలను తీయడం జరుగుతుందని వాహనం నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెంట్ వాహన పత్రాలు ఉండాలని వాహనం నడిపేటప్పుడు చరవాణి మాట్లాడవద్దని అత్యవసరమైన చరవాణి ద్వారా ఫోన్ వస్తే వాహనాన్ని నిప్పుకొని మాట్లాడాలని వాహనం నడుపుకుంటూ శరవాణి మాట్లాడవద్దని మద్యం సేవించి వాహనాన్ని నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా కేసులు కచ్చితంగా నమోదు చేయడం జరుగుతుందని యువకులు మద్యం సేవించుకుంటూ ఎన్నో అగత్యాలకు పాల్పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని యువకులు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించుకుంటూ ఎన్నో అగత్యాలకు పాల్పడడమే కాకుండా వారి ప్రాణాల ను పోగొట్టుకున్నటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయని నేటి సమాజంలో ముఖ్యంగా యువత మద్యానికి అలవాటు పడి వారి జీవితాలనే సర్వనాశనం చేసుకుంటున్నారని మద్యానికి బానిస అయినా వ్యక్తి జీవితంలో ఏనాడు బాగు పడలేదని అలాంటి సంఘటనను ఏ యువకుడు వారి దరిదాపులోకి తెచ్చుకోవద్దని ఆయన సూచించారు నేటి సమాజంలో ప్రేమ ఆప్యాయతలు కోల్పోతున్నటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయని అందరితో మమేకంగా ఉంటూ స్నేహ సంబంధాలను పెంచుకునే విధంగానే యువత ఉండాలని నేటి యువతనే రానున్న తరాలలో భావిభవ భారతదేశాన్ని పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే బాధ్యతలు నేటి యువతరానికే ఉన్నదని అలాంటి యువత మద్యానికి బానిసలై దీని పోనీ చెడు అలవాట్లకు అలవాటు పడకుండా వారి జీవితాలలో ఒక కొత్త వెలుగు వెలిగే విధంగా వారి జీవితం గడపాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన తెలిపారు మండలంలోని ఎక్కడైనా జూదం ఆడిన జూదం పేకాట ఆడిన తమకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారిని గోపంగా ఆడిన తమకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలను బయట పెట్టకుండా గోప్యంగానే ఉంచుతామనినే ఉంచుతామని ఆయన తెలియ చేశారు

# సింగూర్ ప్రాజెక్ట్ ద్వారా 10,000 క్యూసెక్కుల నీటి విడుదల

**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి**



అందోలు నియోజకవర్గ పరిధిలోని సింగూర్ ప్రాజెక్ట్‌లో నీటి మట్టం వేగంగా పెరుగుతోంది. ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్ట్‌లోకి పెద్దఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు వరద నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు గేట్లు తెరవడానికి సిద్ధమయ్యారు. బుధవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో సింగూర్ ప్రాజెక్ట్ గేట్లు తెరచి 10,000 క్యూసెక్కుల వరద నీటిని మంజీరా నదిలోకి విడుదల చేసిన్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు ప్రకటించారు. దీంతో మంజీరా నది పరివాహక ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు. నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉన్నందున పశువులు, గొర్రెల కాపరులు, చేపల వేటకు వెళ్లేవారు, రైతులు నది తీర ప్రాంత ప్రజలు నది సమీపానికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. ఇక రేవెన్యూ, పోలీస్, గ్రామ పంచాయతీ అధికారులు నది తీరంలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పశువులు నది తీర ప్రాంతాల్లోకి వెళ్లకుండా నిరోధించాలని గ్రామస్థులను కోరుతున్నారు. నీటి మట్టం వేగంగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణమే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికార వర్గాలు హెచ్చరించాయి.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.? బీసీ ఆజాది ఫెడరేషన్.

- అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు.? వాగులు, నదులు, చెరువులకు వెళ్లవద్దు.? దాటద్దు.?
- పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి, వాహనదారు లు జాగ్రత్తగా ప్రయాణించాలి.?
- రైతులు చెట్ల కింద, కరెంటు వైర్ల కింద ఉండకూడదు? కరెంట్ స్తంబాలు, తెగిపడ్డ వైర్లను తాకకూడదు.?
- తెలంగాణ రాష్ట్ర బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు.

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజూరాబాద్ అక్టోబర్ 29**

బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి ప్రజలందరూ అప్రమతంగా ఉండాలని బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు.? నీటిలో ఉండే వంతెనలు, కట్టలు దాటకూడదు.? జలపాతాలు, వాగులు, నదులు, చెరువులకు వెళ్లవద్దు.? ఎలక్ట్రిక్ పోల్‌లు, వైర్లను తాకవద్దు.? పాత ఇండ్లళ్ళలో ఉండకూడదు, పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి, వాహనదారు లు జాగ్రత్తగా ప్రయాణించాలి, రైతులు చెట్ల కింద,





కరెంటు వైర్ల కింద ఉండకూడదు, కరెంట్ స్తంబాలు, తెగిపడ్డ వైర్లను తాకకూడదు, ఒకవేళ అత్యవసరంగా బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తే, కచ్చితంగా రెయిన్ కోర్టు లేదా గొడుగును తీసుకెళ్లడం మాత్రం మరచిపోవద్దు అని అన్నారు.

అలాగే వరదల సమయంలో వరదలు తగ్గినప్పుడు మీ ఇంటిని, చుట్టుపక్కల ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. మీ అప్రపత్తమే కాపాడుతుంది, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా మీ ప్రాణాల మీదకు తెచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి మీరు జాగ్రత్తగా ఉండాలి, ఏ సమస్య ఉన్న వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి. రాష్ట్ర, మండల బీసీ ఆజాది ఫెడరేషన్ తరపున ప్రజలకు అధికారులు అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని బీసీ నాయకులు సూచిస్తూ అత్యవసర అయితే తప్ప బయటికి రావద్దు అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలకమ్రి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాల సాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదన్ రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణ్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. బీసీ ఆజాది ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రం.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456